Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక : 322 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 23 ఏప్రిల్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు భేటీ



దిల్లీ: ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం దిల్లీలో కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్‌పాటిల్‌తో భేటీ అయ్యారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై చర్చించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా ఎంపీలు పాల్గొన్నారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్‌తో సీఎం భేటీకానున్నారు. మధ్యాహ్నం తర్వాత కేంద్రమంత్రులు అమిత్‌షా, పీయూష్ గోయల్, అర్జున్ రామ్ మేఘ్‌వాల్‌తో సీఎం సమావేశం కానున్నారు.

మే 2న ప్రధాని మోదీ అమరావతి రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై అమిత్‌షాతో చంద్రబాబు చర్చించనున్నారు. మరోవైపు విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం అభ్యర్థి ఎంపికపైనా చర్చించే అవకాశం ఉంది.

## ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్

# ఆంజనేయులు అరెస్ట్

హైదరాబాద్: ఐపీఎస్ అధికారి, ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ అయ్యారు. ముంబయి నటి జత్వానీకి వేధింపుల కేసులో ఏపీ సీఐడీ అధికారులు ఆయన్ను హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. వైకాపా హయాంలో ఆంజనేయులు ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేశారు. మాజీ సీఎం జగన్‌కు ఆయన అత్యంత విధేయుడిగా వ్యవహరించారు. ప్రస్తుతం పీఎస్ఆర్ ఆంజనేయులు సస్పెన్షన్‌లో ఉన్నారు. హైదరాబాద్ నుంచి ఏపీకి ఆయన్ను తరలిస్తున్నారు. జత్వానీ కేసులో పూర్తిస్థాయిలో సీఐడీ అధికారులు విచారించనున్నారు.



**అన్నీ తానై వ్యవహరించి..**

ముంబయి నటి ఫిర్యాదు కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు రెండో నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో ఇప్పటికే విజయవాడ మాజీ సీపీ కాంతిరాణా తాతా, ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీ సస్పెండ్ అయ్యారు. జత్వానీ వ్యవహారంలో వైకాపా ముఖ్యనేత చెప్పగానే పీఎస్ఆర్ ఆంజనేయులు రంగంలోకి దిగారు. ఆమెపై ఏ కేసు పెట్టాలి.. ఎలా అరెస్ట్ చేయాలనే విషయాలను అన్నీ తానై చూసుకున్నారు. ప్రణాళిక సిద్ధం కాగానే వైకాపా నేత కుక్కల విద్యాసాగర్‌ను పిలిపించి జత్వానీకి వ్యతిరేకంగా ఫిర్యాదు చేయించారు. తన ఆస్తిపై ఆమె తప్పుడు ఒప్పంద పత్రాల్ని సృష్టించి ఇతరులకు విక్రయించినట్లు ఇబ్రహీంపట్నంలో విద్యాసాగర్ ఫిర్యాదు చేశాడు.

ఆ తప్పుడు ఫిర్యాదు ఆధారంగా జత్వానీ, ఆమె తల్లిదండ్రులను పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబయి వెళ్లి జత్వానీ, ఆమె తల్లిదండ్రులను అరెస్ట్ చేసి విజయవాడకు తరలించడం.. రిమాండ్‌కు పంపడం తదితర వ్యవహారాలను కాంతిరాణా, విశాల్ గున్నీ పర్యవేక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైకాపా హయాంలో అధికారులు తమపట్ల వ్యవహరించిన తీరుపై జత్వానీ ఫిర్యాదు చేశారు. తప్పుడు కేసుతో తీవ్రంగా వేధించారని పేర్కొన్నారు. ఆమె ఫిర్యాదుతో విద్యాసాగర్‌తో పాటు పీఎస్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్‌గున్నీలపై కేసు నమోదు చేశారు.



2లో..

**నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక**

మజ్లిస్, బిజెపి మధ్యే పోటీ భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



2లో..

**రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు**

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

# పేద విద్యార్థుల సాంకేతిక విద్యకు భరోసా

### హీల్‌లో అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

### ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం, మే 10 వరకు అవకాశం

ఏలూరు: జిల్లా ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని 'హీల్ ప్యారడైజ్' ప్రాంగణంలో సాంకేతిక విద్య కోసం ప్రత్యేకంగా అత్యాధునిక వసతులతో 'అలేఖ్య హీల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేశారు. ఇందులో అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ కోర్సులైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమ మేధ), ఆండ్రాయిడ్, ఐవోఎస్ డెవలప్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ కోర్సుల వ్యవధి ఏడాది పాటు ఉంటుంది. ఆయా రంగాల్లో నిష్ణాతులతో శిక్షణ ఇప్పిస్తారు. ఉచిత వసతి, భోజనం, శిక్షణ అనంతరం



ప్లేస్‌మెంట్స్‌కు సహకారమూ అందిస్తారు.

అర్హతలు ఇలా: గణితంలో 60 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉండాలి.y గణితం, ఆంగ్లం, బేసిక్ కోడింగ్ స్కిల్స్‌పై నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి. y సంవత్సరాదాయం రూ.లక్షలోపు ఉండాలి. ఆదాయ ధ్రువపత్రం, తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి.

దరఖాస్తుకు ఆఖరు తేది: మే 10
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
పాఠశాల వెబ్‌సైట్: www.healcharity.org
సంప్రదించాల్సిన ఫోన్ నంబరు: 91000 24438

ఏ ప్రాంతం వారైనా చేరవచ్చు

హీల్ సంస్థ కార్యదర్శి తాతినేని లక్ష్మి, సీఈవో కె.అజయ్ కుమార్ నిస్సహాయ స్థితిలో ఉన్న విద్యార్థులకు సేవ చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తు న్నాం. హీల్ ద్వారా పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే మా ధ్యేయం. దేశంలోని ఏ ప్రాంతం వారైనా ఇక్కడ చేరవచ్చు.

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని 'హీల్ ప్యారడైజ్' ప్రాంగణంలో సాంకేతిక విద్య కోసం ప్రత్యేకంగా అత్యాధునిక వసతులతో 'అలేఖ్య హీల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేశారు.**



2లో..

# అంచనాలు పెంచి దోచేస్తున్నారు

### విశాఖలో అప్పనంగా భూములు కట్టబెట్టారు

### పిఎసి సమావేశంలో ప్రభుత్వంపైజగన్ ఫైర్

# తప్పు చేసిన వారిపై చట్టప్రకారమే విచారణ



2లో..

**సాక్ష్యాధారాలు లేకుండా కేసులు పెట్టడం లేదు**

**టిడిపిపై కేసులు పెట్టేందుకు సిఐడి దుర్వినియోగం**

**పిఎస్ఆర్ అరెస్టై హోంమంత్రి అనిత**

**వడదెబ్బ మృతులకు4 లక్షల పరిహారం విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి విపత్తు నిర్వహణ సమీక్షలో మంత్రి అనిత**

రాబోయే రోజుల్లో వడగాల్పులకు గల అవకాశాలపై హోంమంత్రి ఆరా తీయగా.. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీటి నిల్వ చేసినట్లు- తెలిపిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు.. 92 మండలాలను ముందస్తుగా గుర్తించి ఆ ప్రాంత ప్రజలకు నీటి కష్టాలు లేకుండా ఏర్పాట్లు- చేసినట్లు- వెల్లడించారు.




**సామాన్య కార్మికుల పొట్టకొడుతున్న సంస్థలు**

**విజయవాడలో ఆటోవాలాల భారీ నిరసన ప్రదర్శన**

2లో..

# ఓలా ఊబర్‌లను నిషేధించాలి

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల



హైదరాబాద్: తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు.మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫలితాలు విడుదల చేశారు. గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ సారి ఇంటర్ ఫలితాలలో బాలికలదే హవా కొనసాగింది. 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తం 9.97లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఇక రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఇంటర్‌బోర్డు వెల్లడించింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతంతో మొదటి స్థానంలో.. 48.43 శాతంతో మహబూబాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లా 80.12 శాతంతో టాప్‌లో ఉండగా.. కామారెడ్డి జిల్లా 54.93శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యుత్తన్నత స్థానాకలు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లుగా వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుందని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు. విద్యార్థులందరికీ దగ్గరుండి బోధించిన అధ్యాపకులకు, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించిన బోర్డుకు హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నానని తెలుపుతూ భట్టి తన ప్రసంగాన్ని ముగించారు. ఇంటర్ పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. 19 కేంద్రాల్లో పేపర్ల వాల్యూయేషన్ చేపట్టామన్నారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు వారం గడువు ఇస్తున్నట్లు- చెప్పారు. మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రీ వెరిఫికేషన్‌కు రూ.600, రీ కౌంటింగ్‌కు రూ.100 ఫీజుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100 చొప్పున, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇదిలావుంటే ఇంటర్ పరీక్షల ఫలితాల విడుదల కోసం ముగ్గురు మంత్రులు రావడం, వారు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యాశాఖ మంత్రి ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారు. విద్యామంత్రి లేని కారణంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫలితాలు విడుదల చేస్తారని ముందే ప్రకటించారు. మంత్రి లేకుంటే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి లేదా సంబంధించిన ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఫలితాలను ప్రకటించడం ఆనవాయితీ. అయితే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, మరో ఇద్దరు మంత్రులు కలిసి ఫలితాలను విడుదల చేయడంపై

సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇంటర్ పరీక్ష ఫలితాల కోసం ఇంత హంగామా అవసరమా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ- సీఎం ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. అది కూడా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అని చెప్పారు. కానీ డిప్యూటీ సీఎంతో పాటు ఇద్దరు మంత్రులు రావడం.. ఫలితాలను అర గంట ఆలస్యంగా విడుదల చేయడం అయోమయానికి గురి చేసింది.

# మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం



తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ఢంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డలు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన సంకేతం. బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైళ్లలో చిత్రహింసలకు గురిచేసిందని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు. లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ-ఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. పోలీసులు ప్రయివేటు- సైన్యంలా, మానవ మృగాల్లా ప్రవర్తించారన్న ఆరోపణలు నిజమయ్యాయని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరకడం, లగచర్ల రైతులపై దాడి వంటి అంశాలపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ-, జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్ర విమర్శలు చేసినట్లు- కేటీఆర్ పేర్కొన్నారు.

ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక పరాభవంగా నిలిచిందన్నారు.రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హత కోల్పోయారు. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కొడంగల్ ప్రాంతంలోని ఆడబిడ్డలకు జరిగిన అవమానం వల్ల రేవంత్ రెడ్డి వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ స్పష్టం చేశారు. లగచర్ల రైతులపై దాడి చేసిన పోలీసులను సర్వీసు నుండి తొలగించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు పదవీ విరమణ తర్వాత కూడా వదిలిపెట్టమని అధికారులకు హెచ్చరికలు చేశారు. ప్రభుత్వం లగచర్లలో భూసేకరణ చర్యలను తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రజల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించింది.ఏప్రిల్ 27న నిర్వహించనున్న భారాస రజతోత్సవానికి వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు విరాళం ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆ మొత్తాన్ని అందజేశారు.



# అంచనాలు పెంచి దోచేస్తున్నారు

అమరావతి: ప్రతిపనిలోనూ అంచనాలను పెంచి దోచేస్తున్నారని, కూటి ప్రభుత్వంపై వైకాపా అధినేత జగన్ మండిపడ్డారు. ఈ మేరకు పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ ,పీఏసీ సమావేశంలో ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రోమన్ రాజుల కాలంలో గ్లాడియేటర్‌లను పెట్టి.. గ్యాలరీల్లో
ప్రజలను పెట్టి, మనుషులను చంపుకునే పోటీలు పెట్టేవారు. వినోదం కింద రోజుకో దుర్మార్గమైన ఆటలు పెట్టి.. ప్రజలను అందులో మునిగేలా చేసేవారు. దీనివల్ల ప్రజలు తమ కష్టాలను, బాధలను వదిలేస్తారని అభిప్రాయం.. ఇప్పుడు మన పరిస్థితి అలానే ఉంది.. విశాఖలో 3వేల కోట్ల భూమిని ఊరుపేరులేని కంపెనీకి రూపాయికే కట్టబెట్టారు. లులూ గ్రూపునకు 1500-2000 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టారు. రాజధానిలో నిర్మాణపు పనుల అంచనాలను విపరీతంగా పెంచి దోచేస్తున్నారు. అప్పటి రేట్లతో పోలిస్తే సిమెంటు, స్టీల్ రేట్లు పెరిగాయి. 36 వేల కోట్ల పనులను ఇప్పుడు 77 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ తీసేశారు.. మొబలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకు వచ్చారు. ఇంత దోపిడీని గతంలో ఎప్పుడూ చూడలేదని వైఎస్ జగన్ అన్నారు. గతంలో మనం చేసినట్టుగా ఎందుకు బటన్‌లు నొక్కడంలేదని అడిగాను. బటన్‌లు నొక్కితే చంద్రబాబు లాంటివారికి ఏమీ రాదు. ప్రజల ఖాతాలకే నేరుగా వెళ్తోంది. అందుకనే చంద్రబాబు బటన్‌లు నొక్కడంలేదు అంటూ ఎద్దేవా చేశార.. రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు తగ్గిపోతున్నాయి.. దేశ వ్యాప్తంగా ఆదాయాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ పెద్దల జేబుల్లోకి ఆదాయాలు పెరుగుతున్నాయి. ఏదైనా ముఖ్యమైన ప్రజలకు సంబంధించిన సమస్య బయటకు వచ్చిందంటే, వెంటనే చంద్రబాబునాయుడు డైవర్ట్ చేస్తున్నాడు. ఏమీలేకపోతే.. జగన్ మీద ఎవరో ఒకర్ని తీసుకు వచ్చి మాట్లాడిస్తున్నాడు. లేకపోతే ఎవరో ఒకర్ని అరెస్టు చేస్తున్నాడు. ప్రజల నోటిలోకి నాలుగేళ్లు ఇప్పుడు ఎందుకు పోవడంలేదు. గత ప్రభుత్వ పథకాలన్నీ ఎందుకు రద్దుచేశారని ప్రశ్నించారు..
సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని నిలదీశారు. ఆరోగ్యశ్రీ పూర్తిగా ఎత్తివేశారు. 3500 కోట్ల బకాయిలు ఎందుకు పెట్టారు.. ఫీజు రియింబర్స్‌మెంట్ ఇవ్వడంలేదు. ప్రతి క్వార్టర్‌కు 700 కోట్లు- ఇవ్వాలి. ఫీజు రియింబర్స్ మెంట్, వసతీ దీవెన కింద 3900 కోట్లు- బకాయి గత ఏడాది పెట్టారు. ఇప్పుడు ఈ ఏడాది ప్రారంభమైంది. మళ్లీ ఈ ఏడాది ఫీజు రియింబర్స్‌మెంట్ కలుపుకుంటే 7 వేల కోట్లకు గాను 700 కోట్లు- ఇచ్చాడు. ఏ రైతుకు గిట్టు-బాటు- ధరలేదు. పెట్టు-బడి సహాయం లేదు. ఉచిత పంటల బీమా లేదు.. వ్యవస్థల్లో పారదర్శకత లేదు. పెన్షన్లు నాలుగు లక్షలు తగ్గించాడు. కొత్తగా ఒక్క పెన్షన్ ఇచ్చింది లేదు. ఎక్కడ చూసినా రెడ్‌బుక్ పాలనే కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆఈ గణనీయమైన పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. వైసీపీ యుద్ధ వాతావరణంలోనే పుట్టిన పార్టీ.. అంతేకాదు పార్టీ పుట్టిన తర్వాత పదేళ్లపాటు మనం యుద్ధ వాతావరణంలోనే ఉన్నామని గుర్తుచేశారు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. పీఏసీ సమావేశంలో నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పొలిటికల్ అడ్వైజరీ కమిటీ- పార్టీలో అత్యున్నతమైనది. ఇందులో తీసుకునే నిర్ణయాలు పార్టీ దశ, దిశను నిర్ణయిస్తాయి. ప్రతి అంశం మీద పార్టీకి దిశా నిర్దేశర చేస్తుంది. వివిధ అంశాల మీద సమగ్రంగా చర్చిస్తూ, పార్టీకి సూచనలు చేస్తుంది. పార్టీ ఏం చేయాలన్న దానిపైన కూడా తగిన ఆలోచనలు చేస్తుంది.. సలహాలు ఇస్తుందన్నారు.. ఇప్పుడు పార్టీని పునర్ నిర్మించే కార్యక్రమంలో భాగంగా వివిధ బాడీలను నిర్మిస్తూ వస్తున్నాం. జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు- నియోజకవర్గాలకు అబ్జర్వర్లు, పీఏసీ ఏర్పాటు- ఇలా అన్నిరకాలుగా పార్టీ నిర్మాణం అవుతోంది.. గ్రామస్థాయికి కూడా పార్టీ వెళ్లాలి.. బూత్ లెవల్ కమిటీలు కూడా ఏర్పాటుచేసుకోవాలి.. వచ్చే ఆరు నెలల్లో మొత్తం నిర్మాణం పూర్తికావాలని ఆదేశించారు. ప్రజల తరఫున మనం పోరాటాలు ఇప్పటికే మొదలుపెట్టాం. పోరాటాలు ముమ్మరం చేస్తాం అన్నారు వైఎస్ జగన్.. ప్రజల తరఫున గొంతు విప్పాలి. అందరూ ప్రజల తరఫున మాట్లాడాలన్న ఆయన.. పార్టీ అధికారంలోకి వస్తుంది.. మరింతగా ప్రజలకు సేవలందిస్తుందన్నారు.. పార్టీకి పెద్దగా మీడియా లేదు.. కానీ, టీడీపీకి పత్రికలు, అనేక ఛానళ్లు ఉన్నాయి.. సోషల్ మీడియాలో వారికి ఉన్మాదులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. గ్రామస్థాయిలో కార్యకర్తను తయారుచేయాలి. అన్యాయాలను ఎదిరించడానికి, ప్రజల ముందు పెట్టడానికి ఫోన్ అనే ఒక బ్రహ్మాండమైన సాధనాన్ని వాడుకోవాలని సూచించారు.. కాంగ్రెస్ పార్టీని విభేదించి బయటకు వచ్చినప్పుడు మనపై ఇప్పటి మాదిరిగానే తప్పుడు ప్రచారాలు, దుర్మార్గపు ప్రచారాలు చేశారు. ఇప్పుడు కూడా చంద్రబాబు నాయుడిపై వ్యతిరేకతను మూసేయడానికి ప్రయత్నిస్తున్నారు.. రాష్ట్రాన్ని ఒక భయంలో పెట్టి, పాలన కొనసాగించాలన్న చంద్రబాబు నాయుడి ధోరణిపై కచ్చితంగా ప్రజలు తగిన రీతిలో స్పందిస్తారన్నారు.. చంద్రబాబు పెడుతున్న కేసులకు ఏమవుతుంది..? జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు అన్నారు జగన్.. 16 నెలలు నన్ను జైల్లో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితులు లేకుండా చేశారని గుర్తుచేసుకున్నారు.. ఈ ప్రభుత్వం ఎన్నికేసులు పెడితే, ప్రజలు అంతా స్పందిస్తారని తెలిపారు.. ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, పన్నాగాలు తాత్కాలికం.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మన చేసే పోరాటాలు, ప్రజా సమస్యలపట్ల స్పందిస్తున్న తీరును ప్రజలు గుర్తిస్తారు. ఈ మూడు సంవత్సరాలు కూడా ప్రజల్లోకి ఉధృతంగా వెళ్లాలి.. ప్రజల తరఫున గట్టిగా ప్రశ్నించాలి.

## రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

నిజామాబాద్: నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహోత్సవం ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచిందని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. 10 ఏళ్ళల్లో నిజామాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో కేటీఆర్, కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్ళీ మాదే అధికారం, రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు- గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారు.. ఇన్ డైరెక్ట్ గా బీజేపీకి మద్దతిచ్చి బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుంది అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ అనేది ఉండదని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.

## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

హైదరాబాద్: హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబంధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటిస్తారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు- చేశారు. న్నికకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు- చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగనున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మిర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్లు సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ ఆఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది..
పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది..

## తప్పుచేసిన వారిపై చట్టప్రకారమే విచారణ

**విజయవాడ:** తప్పు చేసిన వారికి శిక్షపడాలనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. తమ ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకు వెళ్లట్లేదని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నామని అన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా.. గత జగన్ ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే చర్యలు తీసుకుంటు-న్నామని హోంమంత్రి అనిత చెప్పారు. తెదేపా హయాంలో ఏ అధికారీ ఇబ్బంది పడలేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. వైకాపా అధికారంలో ఉన్న సమయంలో తప్పుడు పనులు చేయడం వల్లే అధికారులు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ నేపథ్యంలో విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. మేం చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నాం. అప్పుడు మాపై కేసులు నమోదయ్యాయి. మా వల్ల ఏ అధికారీ ఇబ్బంది పడిన పరిస్థితి లేదు. గత వైకాపా పాలనలో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు. మా పార్టీ నేతలందరిపైనా తప్పుడు కేసులు పెట్టారు. తెదేపా కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. మహిళలు అని చూడకుండా బెదిరింపులకు పాల్పడ్డారు. తెదేపా నాయకులను వేధించడానికి సీఐడీని వినియోగించిన వ్యక్తి జగన్. కూటమి ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకెళ్లడం లేదు.తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నాం. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా, గత ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే వెళ్తున్నాం. వైకాపా ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే ఎందుకు అరెస్టు అవుతున్నారో ఆ పార్టీ ఆత్మవిమర్శ చేసుకోవాలని అనిత అన్నారు. జగన్ వల్ల గతంలో శ్రీలక్ష్మి లాంటి అధికారులు జైలుకు కూడా వెళ్లారని అనిత అన్నారు.

# ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

**న్యూఢిల్లీ:** చట్టాలు చేయడం, సమస్యలు చర్చించడం ద్వారా పార్లమెంట్ మన ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన సంస్థ అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. అన్నింటికీ
పార్లమెంటును మించినది ఏదీ లేదని.. పార్లమెంటే అత్యున్నతమైనదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు రాష్ట్రాల గవర్నర్లు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను తొక్కిపెట్టడంపైన ఆగ్రహం వ్యక్తం చేసింది. గవర్నర్లు గానీ, రాష్ట్రపతి గానీ శాసనసభ ఆమోదించిన బిల్లులను నిర్దేశ గడువులోపే పరిశీలించి ఆమోదించాలని తీర్పునిచ్చింది. గవర్నర్ రాష్ట్రపతికి బిల్లులని పంపినా.. మూడు నెలలోపే ఆ బిల్లులను క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమిళనాడుకు చెందిన బిల్లులపై సుప్రీంకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ స్పందించారు. పార్లమెంటే సుప్రీం అని..రాష్ట్రపతి విధులకు సంబంధించి ఆదేశాలు ఇచ్చే అధికారం న్యాయవ్యవస్థకు లేదని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా విమర్శలపై మరోసారి ఆయన స్పందించారు. తాను అన్న వ్యాఖ్యలకు కట్టు-బడి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో జగదీప్ ధన్‌కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుపై తాను చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలపై స్పందించారు. రాజ్యాంగ వ్యవస్థ ప్రకారం తాను మాట్లాడిన ప్రతి మాట.. అత్యున్నతమైన జాతి ప్రయోజనాలతో చేసిందే అని అన్నారు. పార్లమెంటే అత్యున్నతమైనది.. న్యాయవస్థ 'సూపర్ పార్లమెంట్' పాత్రను పోషించలేదు, కార్యనిర్వాహక వర్గంలోకి ప్రవేశించలేదు అని అన్నారు. ఈ మేరకు దేశ సర్వోన్నత న్యాయస్థానంపై ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు కంటే పార్లమెంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్ అని పేర్కొన్నారు. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైంది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు. పార్లమెంటే అన్నింటికీ సుప్రీం అని తేల్చి చెప్పారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని గుర్తుచేశారు. ఇటీవల బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వివాదంగా మారింది. నిర్ణీత గడువులోగా రాష్ట్రపతి సమ్మతి తెలపాలని తీర్పు ఇచ్చింది. అంతేకాకుండా వక్ఫ్ చట్టం తదుపరి విచారణ వరకు వాయిదా వేసింది. ఈ నిర్ణయాలే అధికార పెద్దలకు కోపం పుట్టించింది. ఉప రాష్ట్రపతి దగ్గర నుంచి బీజేపీ నేతలంతా సుప్రీం ధర్మాసనంపై విరుచుకు పడుతున్నారు. సుప్రీంకోర్టే ఆదేశాలు ఇస్తే.. ఇక పార్లమెంట్ మూసేసుకోవడం బెటర్ అంటూ ధ్వజమెత్తారు. ఇక బీజేపీ నేతల వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండించింది. సుప్రీంకోర్టును బీజేపీ నేతలు బెదిరిస్తున్నారంటూ ఆరోపించారు.

# ఓలా ఊబర్‌లను నిషేధించాలి

**విజయవాడ:** ఓలా, ఉబర్, రాపిడో తదితర బడా కంపెనీల మోసపూరిత చర్యలపై ఆటో కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కార్మికుల గొంతు కోస్తూ బడా సంస్థలకు మద్దతు తెలపటం పట్ల విజయవాడలో భారీ నిరసన తెలిపారు. మంగళవారం విజయవాడ బిఆర్టిఎస్ రోడ్ లో సిఐటియు అనుబంధ సంస్థ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు భారీ ఆందోళన, ర్యాలీ చేపట్టారు. వందలాది ఆటోలను నిలిపివేసి నిరసన తెలిపారు. భాను నగర్ నుండి ఫుడ్ జంక్షన్ వరకు ప్రదర్శన జరిపారు. అనంతరం ఫుడ్ జంక్షన్ వద్ద సభ నిర్వహించారు. ఈ ఆందోళనలో సిఐటియు, యూనియన్ గౌరవాధ్యక్షులు డి. కాశీనాథ్, కార్యదర్శి కార్యదర్శి కే. దుర్గారావు తదితరులు మాట్లాడారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు ఆటో కార్మికుల ఆందోళనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బాబురావు, కాశీనాథ్, దుర్గారావు మాట్లాడుతూ... ఓలా, ఉబర్, రాపిడో తదితర బడా సంస్థలు యాప్ ల పేరుతో ఒకవైపున ప్రయాణికులను, మరోవైపున ఆటో కార్మికులను దోచుకుంటున్నాయన్నారు. పెట్రోలు, డీజిల్, సిఎన్జి గ్యాస్ రేట్లు-, ఇన్సూరెన్స్ ఇతర ఖర్చులు, భారీ పెనాల్టీలు పెరిగిపోయాయని, ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బడా సంస్థలు పోటీ- పడుతూ ప్రయాణికులను ఆకర్షించడానికి మోసపూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఎ÷-లాట్ ఫారం ఫీజు, కమీషన్ల పేరుతో ఆటో కార్మికుల శ్రమను దోచుకుంటు-న్నాయని, ఇష్టారాజ్యంగా కార్మికుల ఆదాయంలో కోత పెడుతున్నాయని తెలిపారు. ప్రయాణికులకు రాయితీలు ఇస్తున్నట్లు- మోసపూరిత ప్రకటనలు ఇస్తూ, మార్కెట్ మొత్తాన్ని కబళించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. తొలుత రాయితీలు ఇస్తున్నట్లు కనపడినా, భవిష్యత్తులో అటు- ప్రయాణికులను ఇటు కార్మికులను దోచుకుని బడా కంపెనీలు తమ ఖజానా నింపుకోవడానికి కుట్రలు పన్నుతున్నాయని ధ్వజమెత్తారు. ఎలాంటి చట్టాలు, నిబంధనలు పాటించకుండా ఈ సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా, ప్రభుత్వాలు, వివిధ ప్రభుత్వ శాఖలు ప్రేక్షకపాత్ర వహిస్తున్నాయన్నారు. పైపెచ్చు బ్యాంకులు, ప్రభుత్వ ఆర్థిక సంస్థలు, ప్రభుత్వాలు ఈ బడా సంస్థలకు ఆర్థిక సహాయం అందిస్తున్నాయన్నారు. ఆటో కార్మికులకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఉపాధి పేరుతో ఈ బడా కంపెనీలతో (రాపిడో) ఒప్పందాలు చేసుకోవటం శోచనీయమన్నారు. ప్రైవేటు కంపెనీలకు లాభాల కోసం ప్రభుత్వాలు ఒప్పందాలు చేసుకోవడం అధికార దుర్వినియోగం అవుతుందని అన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర
ప్రభుత్వాలు బడా సంస్థల యాప్ లను నిషేధించాలని కోరారు. గతంలో ప్రకటించినట్లు- కేంద్ర ప్రభుత్వం ఉచిత యాప్ ప్రవేశపెట్టాలన్నారు. రవాణా బడా సంస్థల అక్రమ చర్యలను నియంత్రించాలని, ప్రభుత్వం తగు చట్టాలు రూపొందించాలని అన్నారు. ప్రయాణికులకు, కార్మికులకు రక్షణ కల్పించాలని కోరారు. ఆటో, టాక్సీ, బైక్ టాక్సీ తదితర బడా సంస్థల యాప్ ల ద్వారా పనిచేస్తున్న కార్మికులకు ఎటు-వంటి రక్షణ లేదనీ, ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదనీ, వారి శ్రమను దోచుకుంటు-న్నాయని తెలిపారు. మరోవైపు ఈ సంస్థల యాప్ లో లేని ఆటో కార్మికులకు కిరాయిలు లేకుండా చేస్తున్నాయని, దీనితో యాప్ లలో ఉన్న కార్మికులు, లేని కార్మికులు, మరోవైపు ప్రయాణికులు అందరూ దోపిడీకి గురవుతున్నారని వివరించారు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఈ యాప్ ల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, కార్మికులకు, ప్రయాణికులకు అండగా నిలవాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న బడా సంస్థలను ప్రోత్సహిస్తూ, ఆటో కార్మికులపై భారీ పెనాల్టీలు విధించడం అన్యాయమన్నారు. 100 రూపాయల ఫైన్ స్థానంలో వెయ్యి రూపాయలకు ఫైన్ పెంచడం దుర్మార్గమని మండిపడ్డారు. జీవో నెంబర్ 21 పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆటోలు, మోటార్ సైకిళ్ళు ,ఇతర వాహనాలపై భారీ పెనాల్టీలు విధించటం అన్యాయమని దుమ్మెత్తిపోశారు. ప్రభుత్వం పెనాల్టీ ల పేరుతో కొట్లాది రూపాయలు వసూలు చేసి ఖజానా నింపుకుంటు-న్నదని నిప్పులు చెరిగారు. నిబంధనలు
ఉల్లంఘిస్తున్న బడా కంపెనీలకు వత్తాసు ఇస్తూ, ప్రోత్సాహిస్తున్నారనీ, వారితో ఒప్పందాలు చేసుకుంటు-న్నారని మరోసారి ఆరోపించారు. ఆటో కార్మికులందరికీ వాహన మిత్ర పథకం ద్వారా 10 వేల రూ.. కాకుండా 15 వేలకు సంక్షేమం పెంచుతామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, పది నెలలు గడిచినా నోరు మెదపటం లేదని అడిగారు. సంక్షేమ పథకం ద్వారా ఆర్థిక సహాయం చేయకపోగా పెనాల్టీలు, ఇతర రూపాల్లో కార్మికుల నుండే ప్రభుత్వం భారీగా వసూలు చేయటం గర్హనీయమన్నారు. తక్షణమే ఆటో కార్మికులందరికీ హామీ ఇచ్చిన విధంగా 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలన్నారు. 21 నెంబర్ జీవో రద్దు చేయాలనీ, పెనాల్టీలు ఆపాలని డిమాండ్ చేశారు.

# అంచలంచెలుగా అభివృద్ధి సంక్షేమంలిసి.ఎం. చంద్రబాబు తోనే దళితుల అభివృద్ధి

## ఎస్సీ వర్గీకరణ- దళితులకు సమాదరణ!

### తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



కోడుమూరు ఏప్రిల్ 22 మంగళవారం తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారితోనే దళితుల అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ... ఆర్డినెన్స్ ను జారీ చేయడంతో ఎం.ఎస్.పి. జిల్లా నాయకులు ఆంధ్రయ్య మాదిగ, కోడుమూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ భాగ్యరత్న, ఎమ్మిగనూరు టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న,ఎమ్మార్పీఎస్ కోడుమూరు నియోజకవర్గ నాయకులు కె.రాజు మాదిగ,నగేష్ మాదిగ లు ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి గారిని కలిసి శాలువాతో సన్మానించి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ...1992 లో ఎస్సీ వర్గీకరణను డిమాండ్ చేస్తూ.. ఆది జాంబవ అరుంధతి సేవా సంఘం వారు నిజాం కాలేజీ గ్రౌండ్స్ లో లక్షలాదిమంది మాదిగలతో... నిర్వహించిన బహిరంగ సభకు తన తండ్రి దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై 100కు పైగా ఉప కులాలు ఉన్న బీసీలలో వర్గీకరణ ఉన్నప్పుడు ఎస్సీ 59 ఉప కులాలలో వర్గీకరణ అవసరమని బలపరిచారని గుర్తు చేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన కోనేరు రంగారావును ఉప ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యే మదనగోపాల్ ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గా నియమించి కోట్ల కుటుంబం మాదిగలకు పెద్దపీ ఠ వేసిందని పేర్కొన్నారు. 2000–2004 మధ్య నాలుగేళ్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి అట్టడుగు ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేసిన ఘనత చంద్రబాబుకు దక్కిందన్నారు. ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో... రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండడంతో ఎస్సీ వర్గీకరణ కు మార్గం సుగమం అయిందన్నారు. నాడు నేడు రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఏకైక వ్యక్తిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు.

# సీపీఐ(ఎంఎల్)పార్టీ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఏప్రిల్ 22 మంగళవారం సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్ మార్క్సిజం,లెనినిజం, మావో ఆలోచనా విధానం వర్ధిల్లాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న అన్నారు.మంగళవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో ఐ. ఎఫ్.టి.యు కార్యాలయం ఎదుట కామ్రేడ్ లెనిన్ 155వ జయంతిని పురస్కరించుకుని సీపీఐ(ఎంఎల్)పార్టీ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కామ్రేడ్ లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా సుత్తి కొడవలి తో కూడిన ఎర్రజెండాను కామ్రేడ్ సత్యన్న ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ 1870 ఏప్రిల్ 22న కామ్రేడ్ లెనిన్ జన్మించారని తెలిపారు. మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులుగా, సోషలిస్టు రథసారధిగా కామ్రేడ్ లెనిన్ నేతృత్వంలో అనేక విప్లవాలు విజయవంతం చేశారని అన్నారు. ప్రపంచంలో ఎన్ని సిద్ధాంతాలు ఉద్భవించిన, ప్రపంచ గమనాన్ని మార్చిన మార్క్సిస్టు తత్వవేత్తలలో లెనిన్ ఒకరని అన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను పథకాల పేరుతో మభ్యపెడుతున్నాయని అన్నారు. మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగర్ పేరుతో ఆదివాసులు,గిరిజన హక్కుల కోసం పోరాడుతున్న వారిని చంపేయడం దారుణమని తెలిపారు. మూడవసారి ఎన్నికైన బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి ,మనువాద భావజాలాన్ని చాప కింద నీరులా అమలు చేయడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు. నేటి వరకు ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేసి కేవలం కక్ష సాధింపు చర్యలు పూనుకోవడం దారుణమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రకటించాలని, మార్క్సిజం, లేని నిజం ,మావో ఆలోచన సిద్ధాంత వెలుగులో ఉద్యమించాలని పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు,బాబు,పి.వై.ఎల్ డివిజన్ కన్వీనర్ మునెప్ప, పార్టీ నాయకులు మల్లికార్జున, ఖాజా,ఖాదర్,షైక్షవలి,రాజు,రఫిక్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రత్నం ఫౌండేషన్ సంత పేట పాఠశాల కు విరాళం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఏప్రిల్ 22:**

నందికొట్కూరు పట్టణంలోని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సంతపేటలో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా ఈ రోజు రిటైర్డ్ టీచర్ కరుణ రత్నమ్మ భర్త కీ: శే: శ్రీ పెరుమాళ్ళ రాజారత్నం పేరు మీద ఏర్పాటు చేసిన "రత్నం ఫౌండేషన్" తరుపున రాజ రత్నం జ్ఞాపకార్థం వారి కుమారులు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల (కోట) ఫిజికల్ డైరెక్టర్ పెరుమాళ్ళ శ్రీనాథ్ మరియు డా: పెరుమాళ్ళ శ్రీకాంత్ లు పాఠశాల ఆవరణలో విద్యార్థుల మానసిక ఆనందానికి,వినోదం కొరకు "ఉయ్యాల" ఏర్పాటు చేయడానికి 15000 రూపాయలు ఆర్థిక వనరులను పాఠశాల అభివృద్ధి లో కీలక పాత్ర పోషిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిప్పగిరి నారాయణ స్వామి కి, ఉపాధ్యాయురాలు



జయమ్మ కు అందజేశారు. ఈ సందర్భంగా డా: శ్రీకాంత్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు, విద్యార్థుల శ్రేయస్సు కొరకు నిరంతరం శ్రమిస్తున్న ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగలక్ష్మి, సమియున్నిస , హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మే 11 నుండి 19వ తేదీ వరకు జమ్మలమడుగు శ్రీ నారాపుర వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 22**

జమ్మలమడుగు శ్రీ నారాపుర వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మే 11 నుండి 19వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. మే 10వ తేదీన అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.

బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు, రాత్రి 7 గంటలకు వాహనసేవలు జరుగనున్నాయి. మే 20వ తేదీన సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం నిర్వహిస్తారు.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :**

తేదీ

11-05-2025
ఉదయం - ధ్వజారోహణం (ఉదయం 8.15 నుండి 9 గంటల వరకు)
రాత్రి - పెద్దశేష వాహనం



12-05-2025
ఉదయం - చిన్నశేష వాహనం
రాత్రి - హంస వాహనం

13-05-2025
ఉదయం - ముత్యపుపందిరి వాహనం
రాత్రి - సింహ వాహనం

14-05-2025
ఉదయం - కల్పవృక్ష వాహనం
రాత్రి - హనుమంత వాహనం

15-05-2025
ఉదయం - పల్లకీ ఉత్సవం
రాత్రి - గరుడ వాహనం

16-05-2025
ఉదయం - సర్వభూపాల వాహనం
రాత్రి - కల్యాణోత్సవం (సాయంత్రం 6 గంటలకు), గజ వాహనం (రాత్రి 8 గంటలకు)

17-05-2025
ఉదయం - రథోత్సవం
రాత్రి - అశ్వవాహనం

18-05-2025
ఉదయం - సూర్యప్రభ వాహనం
రాత్రి - చంద్రప్రభ వాహనం

19-05-2025
ఉదయం - చక్రస్నానం (ఉదయం 9 గంటలకు)
రాత్రి - ధ్వజావరోహణం

మే 16వ తేదీ సాయంత్రం 6 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. రూ.300/- చెల్లించి గృహస్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డు, ఒక అప్పం, అన్నప్రసాదాలు బహుమానంగా అందజేస్తారు.

ఈ సందర్భంగా హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత కార్యక్రమం, హరికథాగానం, కోలాటాలు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# మే 6 నుండి 8వ తేదీ వరకు తిరుమలలో శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 22.**

శ్రీ పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలు మే 6 నుండి 8వ తేదీ వరకు తిరుమలలో ఘనంగా జరుగనున్నాయి. నారాయణగిరి ఉద్యానవనాల్లోని పరిణయోత్సవ మండపంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

మూడు రోజుల పాటు జరుగనున్న ఈ వేడుకల్లో తొలిరోజు శ్రీ మలయప్పస్వామివారు గజవాహనం, రెండవరోజు అశ్వవాహనం, చివరిరోజు గరుడవాహనంపై వేంచేపు చేస్తారు. మరోపక్క ఉభయ నాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఆ తరువాత కల్యాణమహోత్సవం కన్నుల పండుగగా నిర్వహిస్తారు.

ఆర్జిత సేవలు రద్దు :శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు సందర్భంగా మే 6 నుండి 8వ తేదీ వరకు ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

పౌరాణిక ప్రాశస్త్యం :పురాణాల ప్రకారం సుమారు ఐదు వేల ఏళ్ల కిందట, అంటే కలియుగం తొలినాళ్లలో సాక్షాత్తు వైకుంఠం నుండి శ్రీమహావిష్ణువు శ్రీ వేంకటేశ్వరునిగా భూలోకానికి తరలివచ్చారు. ఆ సమయంలో నారాయణవనాన్ని పరిపాలిస్తున్న ఆకాశరాజు తన కుమార్తె అయిన శ్రీ పద్మావతిని శ్రీవేంకటేశ్వరునికిచ్చి వివాహం చేశారు. ఆకాశరాజు వైశాఖశుద్ధ దశమి శుక్రవారం పూర్వ ఫల్గుణి నక్షత్రంలో నారాయణవనంలో కన్యాదానం చేసినట్లుగా శ్రీ వేంకటాచల మహాత్మ్యం గ్రంథం తెలుపుతోంది. ఆనాటి పద్మావతీ శ్రీనివాసుల కల్యాణోత్సవ ముహూర్తానికి గుర్తుగా ప్రతి వైశాఖ శుద్ధ దశమినాటికి ముందు ఒక రోజు, తరువాత ఒక రోజు కలిపి మొత్తం మూడురోజుల పాటు పద్మావతీ పరిణయోత్సవాన్ని టీటీడీ నిర్వహిస్తోంది. 1992వ సంవత్సరం నుంచి ఈ ఉత్సవం జరుగుతోంది. ఆనాటి నారాయణవనానికి ప్రతీకగా తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో శ్రీ పద్మావతీ పరిణయ వేడుకలు జరగడం విశేషం.

# జిల్లాలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని పట్టిషంగా అమలు చేయాలి



**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్ 22**

పిల్లలు, యుక్త వయసు పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లుల పోషకాహార స్థితిని ఎప్పటి కప్పుడు సరి చూసుకొని పోషకాహార లోపం లేకుండా కృషి చేయాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టర్ లోని సమావేశ మందిరం నందు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు (7 వ పౌష్టికాహార పక్షోత్సవం) పోషణ్ పక్వాడ పై జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశం కు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, ఎత్తు వయసు పిల్లలలో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఏప్రిల్ ఎనిమిదవ తేదీ నుంచి 22వ వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ వారితో కలిసి జిల్లా వ్యాప్తంగా చక్కగా పోషణకు సంబంధించిన 14 రోజులు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. గర్భవతులు, పాలిచ్చే తల్లులు, యుక్త వయసు పిల్లలతో అనుసంధానం అవ్వాలని లేకపోతే తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం, కౌమారదశ బాలికలలో రక్తహీనత తో బాధపడడం, శారీరక, మానసిక పెరుగుదల నిలిచిపోవడం వంటి సమస్యలకు గురికావాల్సి ఉంటుందని అన్నారు. నోడల్ డిపార్ట్మెంట్ అయినా మహిళా శిశు సంక్షేమ శాఖ వారు అంగన్వాడి స్థాయిలో అందరినీ సమన్వయం చేసుకొని పోషకాహారం పై అవగాహన కల్పించాలన్నారు. 1000 రోజులు అయిన గర్భం దాల్చిన నుంచి బిడ్డ పుట్టిన 2 సంవత్సరాల లోపు వరకు గల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. గర్భం దాల్చినప్పటి నుంచి స్కానింగ్, హిమోగ్లోబిన్ చెకప్, టీకాలు వేయించుకోవడం, ఐరన్ ఫోలిక్ మాత్రలు వాడడం చర్యల వలన ఆరోగ్య ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాకార కిట్స్ వారు సద్వినియోగం చేసుకుంటున్నారో లేదో ఎప్పటికప్పుడు సరిచూసుకోవాల్సిన బాధ్యత అంగన్వాడి కార్యకర్తలు అని తెలిపారు. ఆశ, ఏఎన్ఎం వర్కర్లు వారి పరిధిలోని గర్భం దాల్చిన మహిళలకు పౌష్టికాహారం గురించి తెలియజేయాలని వారి పాత్ర ముఖ్యమైందని తెలిపారు. సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రత్యేక కౌన్సిలింగ్ ఇస్తూ హైరిస్క్ కేసులనుగుర్తించి ప్రత్యేక దృష్టి పెట్టాలనీ సంబంధిత శాఖల వారు చూడాలన్నారు. వయసు మరియు ఎత్తుకు తగిన బరువు కంటే ఎక్కువ బరువు ఉండటం వలన పిల్లలు ఊబకాయంకు గురి అవుతారని ఆహారపు అలవాట్ల మీద ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గర్భవతి రెండు నెలల డెలివరీ కి ముందే ఏ హాస్పిటల్లో డెలివరీ చేసుకోవాలో మ్యాపింగ్ చేసుకోవాలన్నారు. మ్యాపింగ్ చేసుకోవడం వలన సంబంధిత హాస్పిటల్లో సాధారణ సుఖ ప్రసవం అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని మాట్లాడుతూ.. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భవతులు, బాలింతలు, యుక్త వయసు పిల్లలు, చిన్న పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా చేయడమే లక్ష్యంగా అనేక పోషకాహార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గర్భవతిగా ఉన్నప్పటి నుంచి తిరిగి తల్లి అయ్యేంతవరకు అన్ని రకాల సౌకర్యాలు, వారిలో పోషణ స్థితిని పెంపొందించే దిశగా అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. చిన్నపిల్లలకు 6 నెలల వరకు తల్లిపాలు తాగించడం వంటి అలవాటు చేయించాలని గ్రామస్థాయి వరకు అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల ఏప్రిల్ 8 నుంచి 22 వరకు గ్రామస్థాయిలో స్థానికంగా ఉండే మహిళా సంఘాలు, హెల్త్ సమన్వయంతో ఆరోగ్య స్థితిని తెలుసుకొనేలా అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జరిగింది తెలిపారు.

ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ గర్భవతులకు శ్రీమంతం, చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం తర్వాత శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన చిరుధాన్యాల స్టాల్ ను పరిశీలించి డిపార్ట్మెంట్ వారిని అభినందించారు.

# వృత్తి విద్య కోర్సుల సర్టిఫికెట్లు పంపిణీ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఏప్రిల్ 22**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొణిదెల లో హెల్త్ ఒకేషనల్ వృత్తి విద్యా కోర్స్ పూర్తి చేసుకొన్న విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శ్రీరామచంద్ర మూర్తి చేతుల మీదుగా సర్టిఫికెట్ లు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి ఇలాంటి వృత్తి విద్యా కోర్సులు నేర్చుకోవడం ద్వారా భవిష్యత్ లో మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని గ్రామీణ ప్రాంతం లో విద్య అభ్యసించే వారికి పి ఎమ్ శ్రీ స్కూల్ ఒక వరమని తెలిపారు ఒకేషనల్ టీచర్ శాకిరా కృషి ని అభినందించారు. అదేవిదంగా వేసవిలో తమ పాఠశాల లో మహిళలకు కుట్టు శిక్షణ మరియూ క్రీడాకారులకొరకు కబడ్డీ వాలిబాల్ లలో శిక్షనా శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీచర్లు ఎల్లన్న, వ్యాయామవుపాధ్యాయులు స్వామీదాస్ రవికుమార్ సచివాలయం సిబ్బంది శారద తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ పోలీసులు కోళ్ల బాపురంలో నాటు సారా స్థావరాలపై దాడులు

:-నవోదయం 2.0 అవగాహన కార్యక్రమం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ ఏప్రిల్ 22 :**



రాజశ్రీ నంద్యాల జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్ రవికుమార్ ఆదేశాల మేరకు నందికొట్కూరు మండలం లోని కోళ్ల బావాపురం గ్రామంలోని అటవీ ప్రాంతంలో నాటు సారా స్థావరాలపై దాడులు జరిపే 400 లీటర్లు బెల్లం పూట ధ్వంసం చేయడం అయినది తదుపరి గ్రామ ప్రజలకు నవోదయం 2.%ా% అవగాహన కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శివన్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జయరాముడు రేషన్ డీలర్, నాగలక్ష్మి మరియు ఎక్సైజ్ ఎస్సైలు భాష్యం శ్రీనివాసులు ఎస్ఎండి జఫరుల్లా సిబ్బంది ఎం శేఖర్య నాయకుడు ఎం శివన్న పి రమీజా ఎన్ కృపావరకుమారి ను పాల్గొన్నారు.

# శ్రీమద్రామాయణం అన్ని వర్గాలను ప్రభావితం చేసినది


**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఏప్రిల్ 22:**



నందికొట్కూరులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాంలో భాగంగాశ్రీమద్రామాయణం కేవలం ఒక ఇతిహాస గ్రంథం మాత్రమే కాదు, ఒక సామాజిక, రాజకీయ మరియు సాంస్కృతిక గ్రంథం కూడా అని, ఇది భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం ప్రపంచంలోని అన్ని వర్గాల ప్రజలను ప్రభావితం చేసినది, చేస్తూనే ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక కార్యక్రమం ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం వి. నాగేశ్వర రెడ్డి చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను అలరించినది. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, అర్చకులు గురు బసయ్య, మంజునాథ, ఆలయ కమిటీ అధ్యక్షులు సాపూరు శంకరప్ప, మహిళా మండలి అధ్యక్షులు, పార్వతమ్మ , మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లూరు లక్ష్మి, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సోమిశెట్టి లత, శెట్టి గిరిజ, శెట్టి రేణుక, రాధా, మల్లేశ్వరమ్మ, అనూష, సౌజన్య, జగదీశ్వరి, సతీదేవి, రజిని, సుగుణ, సాపూరి సుధాకర్, గంగప్ప, కాళ్ళూరి శివప్రసాద్, శెట్టి పెద్ద వీరన్న, సాంబశివప్ప, శెట్టి విజయశంకర్, శెట్టి సుధాకర్, శెట్టి రవీంద్ర ప్రసాద్, సపూరి రవికుమార్, భాగవత సమాజం సభ్యులు జయరాం రెడ్డి, పెద్ద నాగలక్ష్మయ్య, ఎల్. రామ లక్ష్మయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక


# నా ప్రతి అడుగు.. ఆలోచన.. మీ కోసమే



**'స్వర్ణాంధ్ర-2047' అందరి ఆకాంక్షల సమాహారమని..ప్రజల మద్దతు, సహకారం, సమష్టి కృషితో ఆ కలను నిజం చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.**

అమరావతి: 'స్వర్ణాంధ్ర-2047' అందరి ఆకాంక్షల సమాహారమని..ప్రజల మద్దతు, సహకారం, సమష్టి కృషితో ఆ కలను నిజం చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. నా ప్రతి అడుగు, ఆలోచన, కార్యక్రమం ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసమే..అందరికీ అవకాశాలు కల్పించేలా, ప్రతి పౌరుడి భవిష్యత్తుకూ భరోసా ఇచ్చేలా పాలన సాగిస్తా' అని స్పష్టం చేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ 'ఎక్స్' వేదికగా ధన్యవాదాలు తెలిపారు. పల్లె నుంచి దేశ, విదేశాల్లోనూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 'ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి అవకాశం ఇచ్చిన తెలుగు ప్రజలకు రుణపడి ఉంటా. మీ ఆదరాభిమానాలు, నమ్మకం. నా బాధ్యత, నిబద్ధతలను మరింత పెంచాయి. తెలుగు సమాజ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా మీరంతా ఉత్సాహం నింపారు. మీ కలలు, ఆకాంక్షలు సాకారం చేయడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తా' అని చంద్రబాబు పేర్కొన్నారు.

నాలెడ్జ్ ఎకానమీని తీర్చిదిద్దుదాం...

'ప్రపంచ ఆవిష్కరణలు, అవకాశాలకు కేంద్రంగా రాష్ట్రాన్ని మలచాలనేదే నా తపన. థింక్ గ్లోబల్లీ-యాక్ట్ గ్లోబల్లీ విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుకుందాం. పేదరికం లేని సమాజం స్థాపించాలనేదే నా సంకల్పం. అందుకే పీ4కు శ్రీకారం చుట్టా. ప్రతి సంపన్నుడూ.

.పేదవారి కోసం

పాటుపడాలి. గతంలో నేను ప్రారంభించిన జన్మభూమి సమాజంలో మార్పుతెచ్చింది' అని చంద్రబాబు స్పష్టం చేశారు.ఆత్మగౌరవం తెలుగు ప్రజల రక్తంలోనే ఉంది'ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉన్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణం. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్న వారిలో ముందువరుసలో ఉన్నాం. 2047 నాటికి ప్రపంచంలో తెలుగు జాతిని శక్తిమంతం చేద్దాం. అందరూ ఇందులో భాగస్వాములు కండి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# డీఎస్సీ దరఖాస్తు సమయంలోనే పోస్టుల ఎంపికకు ఐచ్ఛికాలు

**మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ ఆదివారం విడుదల చేసింది. రాష్ట్ర, జోనల్, జిల్లాల వారీగా పోస్టులు, సబ్జెక్టుల పోస్టులు, రిజర్వేషన్లతో పూర్తిస్థాయిలో ఖాళీల వివరాలను పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.**



అమరావతి:మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ ఆదివారం విడుదల చేసింది. రాష్ట్ర, జోనల్, జిల్లాల వారీగా పోస్టులు, సబ్జెక్టుల పోస్టులు, రిజర్వేషన్లతో పూర్తిస్థాయిలో ఖాళీల వివరాలను పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. ఈసారి దరఖాస్తు ప్రక్రియలో కొత్తగా రెండు విధానాలను తీసుకొచ్చింది. యాజమాన్యాల వారీగా ఆయా పోస్టులకు ఐచ్ఛికాల నమోదు చేయాలని పేర్కొంది. దరఖాస్తు గడువు ముగిసేలోపు అర్హత ధ్రువపత్రాలను తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. గతంలో మెరిట్ జాబితా విడుదల చేసిన తర్వాత వీటిని స్వీకరించేవారు. ఈసారి ముందుగానే వీటిని తీసుకుంటున్నారు. ఒక అభ్యర్థి మూడు రకాల పోస్టులకు దరఖాస్తు చేస్తే పోస్టుల వారీగా ప్రాధాన్యాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ అభ్యర్థి మెరిట్ జాబితాలో ఉంటే ఈ ఐచ్ఛికాల ప్రకారమే పోస్టింగ్‌లు ఇస్తారు.మొదట దరఖాస్తు సమర్పించినప్పటికీ గడువు ముగిసేలోపు అర్హత ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. వీటిని సమర్పించకపోతే హాల్‌టికెట్లు జారీ చేయరు. దరఖాస్తులో ఏమైనా తప్పులు ఉంటే సమర్పించిన తర్వాత ఎలాంటి సవరణలకూ అవకాశం ఉండదు. అభ్యర్థులు ముందుగానే అన్నీ సరిచూసుకుని, దరఖాస్తులు సమర్పించాలి. ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు, దరఖాస్తుల స్వీకరణ ఏప్రిల్ 20నుంచి మే 15వరకు కొనసాగుతుంది.మే 20 నుంచి నమూనా పరీక్షలు ఉంటాయి.మే 30 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.గతంలో దరఖాస్తు చేసిన వారికి ఫీజు మినహాయింపువైకాపా ప్రభుత్వ హయాంలో ఎన్నికల ముందు విడుదల చేసిన డీఎస్సీ-2024కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకుండా ఈసారి దరఖాస్తు సమర్పించొచ్చు. అప్పట్లో దరఖాస్తు చేసిన పోస్టుకు కాకుండా ఇతర పోస్టులకు దరఖాస్తు చేస్తే మాత్రం ఆ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.అభ్యర్థులు ఒక్కో దరఖాస్తుకు రూ.750 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి పోస్టుకు ప్రత్యేకంగా దరఖాస్తు ఫీజు చెల్లించాలి. అభ్యర్థులు ఎవరైనా తప్పుడు సమాచారాన్ని నింపితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడంతోపాటు దరఖాస్తును తిరస్కరిస్తారు. అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితిని జులై ఒకటో తేదీ నాటికి 44ఏళ్లుగా ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 49ఏళ్లు, దివ్యాంగ అభ్యర్థులకు 54ఏళ్లుగా నిర్ణయించారు.

ప్రత్యేక విద్య బీఈడీ కలిగిన అభ్యర్థులు సాధారణ పాఠశాలల్లోని పోస్టులకు అర్హత కలిగి, పోస్టుకు ఎంపికైతే వారికి ఆరు నెలలు ప్రత్యేక శిక్షణ ఇస్తారు.

ఎస్సీ వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్‌ను అమలు చేశారు. క్రీడల కోటా వారికి మూడు శాతం రిజర్వేషన్ కల్పించారు.

ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు అకడమిక్స్, ఆంగ్ల భాష నైపుణ్యంపై ప్రాథమిక శిక్షణ ఇస్తారు.ఆన్‌లైన్ పరీక్షలో నార్మలైజేషన్ విధానంకంప్యూటర్ ఆధారిత పరీక్ష(ఆన్‌లైన్) ఉంటుంది. జిల్లా కేంద్రాలు,

పురపాలికలు, రెవెన్యూ డివిజన్, మండల కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలు ఉంటాయి.ఆన్‌లైన్ పరీక్షలు జూన్ 6 నుంచి జులై 6 వరకు ఉంటాయి. డీఎస్సీకి వచ్చే దరఖాస్తుల ఆధారంగా వీటిని పొడిగించడం, తగ్గించడం జరుగుతుంది.అభ్యర్థుల సంఖ్య పెరిగి, పరీక్ష కేంద్రాల సమస్య ఏర్పడితే ఆయా జిల్లాలకు సమీపంలోని పక్క రాష్ట్రాల్లో కేంద్రాలను కేటాయిస్తారు. ప్రతి పరీక్షా కేంద్రం ఒక విడతకు 300 నుంచి 500మంది పరీక్ష రాసే సామర్థ్యంతో ఉంటాయి.ఆన్‌లైన్ పరీక్ష కొన్ని రోజులపాటు జరుగుతుంది. అందువల్ల అన్ని సెషన్లను కలిపి ఈఏపీసెట్, జేఈఈల్లో అమలుచేస్తున్నట్లు నార్మలైజేషన్ విధానాన్ని పాటిస్తారు.

అర్హత ధ్రువపత్రాల అప్‌లోడ్ తప్పనిసరి
గతంలో దరఖాస్తు చేసిన వారు ఫీజు చెల్లించక్కర్లేదు!
ఆన్‌లైన్ పరీక్ష.. అవసరమైతే పక్క రాష్ట్రాల్లో కేంద్రాలు
పీడీ, పీఈటీలకు టెట్ లేదు..ద్విభాషల్లో ప్రశ్నపత్రాలు
మెగా డీఎస్సీ ప్రకటన విడుదల చేసిన విద్యాశాఖ
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం..
తుది గడువు మే 15

# 'ర్యాలీని రాజకీయం చేయొద్దు.. వెళ్లిపోండి!'



చిలకలూరిపేట:పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడదల రజినికి చేదు అనుభవం ఎదురైంది. తాము శాంతియుతంగా చేస్తున్న ర్యాలీని రాజకీయం చేయొద్దని ఆమెను పలువురు ముస్లింలు అడ్డుకున్నారు. వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్ ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ చిలకలూరిపేటలో ముస్లింలు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. కళామందిర్ సెంటర్ నుంచి ఇది ప్రారంభమైంది. చౌత్రా సెంటర్ వద్దకు రాగానే మాజీ మంత్రి విడదల రజిని అందులోకి ప్రవేశించి కొంత దూరం నడిచారు. ఈ క్రమంలో కొందరు అభ్యంతరం తెలిపారు. దాంతో ర్యాలీ నుంచి వెళ్లిపోవాల్సిందిగా పోలీసులు ఆమెను కోరారు. 'అన్ని చోట్ల నిరసన ర్యాలీలు జరుగుతున్నాయి.. పలు పార్టీల నాయకులు పాల్గొంటున్నారు.. చిలకలూరిపేటలో మాత్రమే కాదు కదా ' అని పోలీసులతో రజిని వాగ్వాదానికి దిగారు. 'ర్యాలీలో పార్టీలకతీతంగా ముస్లింలంతా పాల్గొన్నారు. అందుకే ఒక పార్టీకి చెందిన మిమ్మల్ని వద్దన్నాం' అని రజినికి కొందరు ముస్లింలు తెలిపారు. చేసేదేమీ లేక ఆమె వైకాపా నాయకులతో ర్యాలీ నుంచి దూరంగా వెళ్లి, విలేకరులతో మాట్లాడి వెళ్లిపోయారు.

# సమస్యలపై స్పష్టత లేని విపక్షాలు !

పార్లమెంట్ సమావేశాల్లో ప్రజలకు సంబంధించిన అంశాలపై చర్చ సాగడం లేదు. ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఘోరంగా విఫలం అవుతోంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చకు తేవడం లో ఆ పార్టీ గత కొంత కాలంగా పార్లమెంటులో విఫలం అవుతోంది. ఎంతసేపు కేవలం బిజెపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందే తప్ప..సమస్యలను ఆధారంగా చేసుకుని బిజెపిని విమర్శలు చేయడం లేదు. పార్లమెంట్ ఇప్పుడు కాంగ్రెస్, బిజెపిల మధ్య వ్యక్తిగత ఎజెండాగా మారింది. మిగతా విపక్షాలు కూడా అలాగే ఉన్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో గతంలో చక్కటి చర్చ జరిగేది. ప్రభుత్వం కూడా చర్చలకు అవకాశం ఇచ్చేది. ఇప్పుడా పరిస్థితి లేదు. సాదాసీదాగా పార్లమెంట్ సమావేశాలు సాగుతు న్నాయి. ఏ పార్టీ ఎజెండా దానికి ఉంది. దాని ప్రాకరమే సాగుతున్నారు. డిఎంకె హిందీవ్యతిరేకత, డీలిమిటేషన్‌పై పోరాడుతోంది. ఆ అంశాలను ప్రస్తావించి హడావిడి చేసింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. ఈ పార్టీలో అన్నీ అవలక్షణాలు చోటుచేసుకున్నాయి. కేవలం ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది. వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ పోతున్నారు. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదుమాత్రగానే ఉంటుంది. దేశంలో నిరుద్యోగం గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడిస్తోంది. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా..గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు.

# ధరలతో సామాన్యుల కుదేలు

విజయవాడ: ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు.. అన్నచందగా మారింది.ఒక వైపు పప్పు, ఉప్పులు మొదలు కొని ధరలు వరుసగా పెరగడంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. సామాన్యుడి నడ్డి విరిచే విధంగా ధరలు పెంచుకుంటూ పోవడంతో ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న ధరలు సామాన్య ప్రజలను నట్టేట ముంచేలా ఉన్నాయి.





కొవిడ్ అనంతర పరిణామాలతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమ వుతున్న ప్రస్తుత తరుణంలో నిత్యావసర ధరలు భారంగా మారుతున్నాయి. మోదీ పాలనలో సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని అనుకున్నాం. కానీ అసలు గరీబోళ్లకే గండి పడేటట్టు ధరలు పెంచుతున్నారు. బియయం మొదలు పప్పులు ఉప్పుల ధరలు అందనంతగా పెరిగి పోతున్నాయి. కూరగాయల ధరలు మండుతున్నాయి.

# సెబీ కొత్త చీఫ్‌గా తుహిన్ కాంత పాండే నియామకం



స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ' నూతన సారథిగా తుహిన్ కాంత పాండే నియమితులయ్యారు. స్టాక్ మార్కెట్ల

నియంత్రణ సంస్థ 'సెబీ' నూతన సారథిగా (తుహిన్ కాంత పాండే నియమితులయ్యారు. ప్రస్తుతం ఆర్థిక శాఖ కార్యదర్శిగా పని చేస్తున్న ఆయనకు సెబీ చీఫ్ బాధ్యతలు అప్పగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర నియామకాల కమిటీ గురువారం ఇందుకు ఆమోదం తెలిపింది. కాగా, ప్రస్తుతం సెబీ చీఫ్‌గా ఉన్న మాధాబీ పురీ బుచ్ మూడేళ్ల పదవీ కాలం నేటితో (ఫిబ్రవరి 28తో) ముగియనుంది. ఈ నేపథ్యంలో తుహిన్ కాంత పాండేను సెబీ కొత్త చీఫ్‌గా ప్రభుత్వం నియమించింది.

తుహిన్ కాంత పాండే 1987 బ్యాచ్ సీనియర్ ఐఏఎస్ అధికారి. ఆయన గతంలో ఆర్థిక కార్యదర్శిగా, రెవెన్యూ కార్యదర్శిగా పనిచేశారు. ఎయిరిండియా ప్రైవేటీకరణలో పాండే కీలక పాత్ర పోషించారు. తుహిన్ కాంత పాండేకు ఫైనాన్స్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌లో విస్తృత అనుభవం ఉంది. రానున్న మూడేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగనున్నారు.

ఇక ఇప్పటి వరకూ సెబీకి చీఫ్‌గా వ్యవహరించిన మాధాబీ పూరీ బుచ్‌ను కేంద్రం 2022 ఫిబ్రవరి 28న నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆమె అదే ఏడాది మార్చి 2వ తేదీన బాధ్యతలు స్వీకరించారు. సెబీకి ఓ మహిళ చైర్మన్‌గా నియామకం కావడం ఇదే తొలిసారి. మాధవి గతంలో ఐసీఐసీఐ సెక్యూరిటీస్ హెడ్‌గా సేవలందించారు. 2017 నుంచి 2021 మధ్య కాలంలో సెబీ పూర్తి స్థాయి మెంబర్‌గా పని చేశారు. సెబీ చీఫ్‌గా ఆమె పదవీ కాలం నేటితో ముగియనుంది.

# దలాల్ స్ట్రీట్‌పై ట్రంప్ సుంకాల హెచ్చరికల దెబ్బ..



చైనా ఉత్పత్తులపై పది శాతం అదనపు దిగుమతి సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో అంతర్జాతీయ మార్కెట్లలో ధోరణికి అనుగుణంగా దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం సుమారు రెండు శాతం పతనంతో ముగిశాయి. దేశీయ స్టాక్ మార్కెట్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'టారిఫ్'ల మోత మోగుతున్నది. ఇప్పటికే చైనా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై అదనంగా పది శాతం సుంకాలు విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ తాజాగా చేసిన ప్రకటన ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీన పడింది. అంతర్జాతీయ మార్కెట్లలో నష్టాలకు అనుగుణంగా ఫలితంగా దేశీయ ఈక్విటీ మార్కెట్లు నెత్తురోడాయి. బీఎస్ఈ-30 సెన్సెక్స్, ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ దాదాపు రెండు శాతం వరకూ నష్టపోయాయి.

బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 1,414.33 పాయింట్లు (1.90 శాతం) నష్టపోయి 73,198.10 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 1,471.16 పాయింట్లు (1.97 శాతం) పతనంతో 73,141.27 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. మరోవైపు ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ వరుసగా ఎనిమిదో రోజు నష్టాలను చవి చూసింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ ట్రేడింగ్ ముగిసే సమయానికి 420.35 పాయింట్లు (1.86 శాతం) నష్టపోయి 22,124.70 పాయింట్ల వద్ద స్థిర పడింది. గతేడాది సెప్టెంబర్ 27న జీవిత కాల గరిష్ట స్థాయి 85,978.25 పాయింట్లను తాకిన సెన్సెక్స్.. నాటి నుంచి ఇప్పటి వరకూ 12,780.15 పాయింట్లు (14.86శాతం) నష్టపోయింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ గత సెప్టెంబర్ 27న జీవిత కాల గరిష్టం 26,277.35 పాయింట్లకు చేరుకుంది. నాటి నుంచి ఇప్పటి వరకూ 4,152.65 పాయింట్లు (15.80 శాతం) నష్టపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్‌లో టెక్ మహీంద్రా ఆరు శాతానికి పైగా నష్టపోగా, ఇండస్‌ఇండ్ బ్యాంకు ఐదు శాతం పతనమైంది. మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్ టెల్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టైటాన్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), నెస్లే, మారుతి సుజుకి స్టాక్స్ భారీగా పతనం అయ్యాయి. మరోవైపు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మాత్రమే లాభాలతో ముగిసింది. ఆసియా మార్కెట్లలో సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్ భారీ నష్టాలతో సరిపెట్టుకున్నాయి. యూరోపియన్ యూనియన్ మార్కెట్లు పూర్తిగా నష్టాలతో ముగిశాయి. గురువారం వరకూ విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) రూ.556.56 కోట్ల విలువైన వాటాలు ఉపసంహరించారు. గ్లోబల్ ఆయిల్ బెంచ్ మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్‌పై 0.69 శాతం తగ్గి 73.53 డాలర్లు పలుకుతుంది.

# దేశీయ విమాన ప్రయాణికులు హైజంప్..

**సరైన సమయానికి విమాన సర్వీసులు నడిపిన సంస్థల్లో 75.5 శాతంతో ఇండిగో తొలిస్థానంలో నిలువగా..ఆకాశ ఎయిర్ 71.5 శాతం, ఎయిర్ ఇండియా 69.8 శాతం, అలయెన్స్ ఎయిర్ 57.6 శాతం, స్పైస్‌జెట్ 54.8 శాతంతో ఉన్నాయి. గత నెలలో విమానాలు రద్దు కావడంతో 41 వేల మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.**



దేశీయ విమానప్రయాణికులు అంతకంతకు పెరుగుతున్నారు. జనవరి నెలలో దేశీయంగా 1.46 కోట్ల మంది విమానాల్లో ప్రయాణించారని డీజీసీఏ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో ప్రయాణించిన 1.31 కోట్లతో పోలిస్తే 11.28 శాతం అధికమయ్యారని తెలిపింది. సంస్థల వారీగా 65.2 శాతం మార్కెట్ వాటాతో ఇండిగో తొలిస్థానంలో నిలిచింది.

దేశీయ విమానప్రయాణికులు అంతకంతకు పెరుగుతున్నారు. జనవరి నెలలో దేశీయంగా 1.46 కోట్ల మంది విమానాల్లో ప్రయాణించారని డీజీసీఏ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో ప్రయాణించిన 1.31 కోట్లతో పోలిస్తే 11.28 శాతం అధికమయ్యారని తెలిపింది. సంస్థల వారీగా 65.2 శాతం మార్కెట్ వాటాతో ఇండిగో తొలిస్థానంలో నిలిచింది. ఎయిర్ ఇండియా గ్రూపు మార్కెట్ వాటా 25.7 శాతానికి తగ్గింది. అలాగే ఆకాశా ఎయిర్, స్పైస్‌జెట్‌ల మార్కెట్ వాటా వరుసగా 4.7 శాతం, 3.2 శాతానికి పెరిగాయి.

గత నెలలో విమానాల రద్దు 1.62 శాతంగా ఉన్నాయి. వీటిలో అత్యధికంగా ఫ్లై బిగ్ వాటా 17.74 శాతంగా ఉండగా, ఆ తర్వాతి స్థానాల్లో ఫ్లై 91(5.09 శాతం) అలయెన్స్ ఎయిర్(4.35 శాతం) ఉన్నాయని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. సరైన సమయానికి విమాన సర్వీసులు నడిపిన సంస్థల్లో 75.5 శాతంతో ఇండిగో తొలిస్థానంలో నిలువగా..ఆకాశ ఎయిర్ 71.5 శాతం, ఎయిర్ ఇండియా 69.8 శాతం, అలయెన్స్ ఎయిర్ 57.6 శాతం, స్పైస్‌జెట్ 54.8 శాతంతో ఉన్నాయి. గత నెలలో విమానాలు రద్దు కావడంతో 41 వేల మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీరికి విమానయాన సంస్థలు రూ.46.46 లక్షలు పరిహారం రూపంలో చెల్లించాయి.

ఆకాశ ఎయిర్ మరో ప్రాంతీయ రూట్‌లో నూతన విమాన సర్వీసును ప్రారంభించడానికి సిద్ధమవుతున్నది. ఏప్రిల్ 4 నుంచి హైదరాబాద్ నుంచి బీహార్‌లోని దర్భంగా(వయా ఢిల్లీ) మధ్య సర్వీసును అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ప్రకటించింది. ఈ రెండు నగరాల మధ్య రోజువారి విమాన సర్వీసును నడుపుతున్నట్లు తెలిపింది.

# భారత్‌పై టారిఫ్‌ల కత్తి!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ హెచ్చరికలకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు తలొగ్గినట్టే కనిపిస్తున్నది. తమ దేశ వస్తూత్పత్తులపై అధిక సుంకాలను వేస్తున్న దేశాలకు ప్రతీకార సుంకాలు తప్పవని అగ్రరాజ్య అధ్యక్షుడు ఈమధ్య కాలంలో పదేపదే చెప్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో భారత్‌కూ సుంకాల పోటు ఉంటుందని ఇటీవలి అమెరికా పర్యటనలో ప్రధాని మోదీకి ట్రంప్ నిర్మొహమాటంగా చెప్పిన సంగతీ విదితమే. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైనట్టు తెలుస్తున్నది. ఇందులో భాగంగానే అమెరికా నుంచి భారత్‌కు వస్తున్న వివిధ రకాల దిగుమతులపై ప్రస్తుతం విధిస్తున్న సుంకాలను తగ్గించేందుకున్న అవకాశాలను అన్వేషిస్తున్నట్టు సంబంధిత అధికార వర్గాలు చెప్తున్నాయి.

కార్లు, మోటర్‌సైకిళ్లు తదితర ఆటోమొబైల్స్, వ్యవసాయ ఉత్పత్తులు, రసాయనాలు, కీలక ఔషధాలు, కొన్ని వైద్య పరికరాలు, ఎలక్ట్రానిక్స్, విస్కీసహా మరికొన్నింటిపై వసూలు చేస్తున్న సుంకాలను తగ్గించే వీలుందంటున్నారు. తద్వారా అమెరికా అధిక సుంకాల నుంచి తప్పించుకోవచ్చన్న అభిప్రాయాలను వారు వ్యక్తం చేస్తున్నారు. నిజానికి కేంద్ర ప్రభుత్వం.. అమెరికా సుంకాలను తప్పించుకోవడానికి ఇప్పటికే నిర్దేశించుకున్న సుంకాల కోత కంటే ఇంకా ఎక్కువగానే టారిఫ్‌లను తగ్గించాల్సి రావచ్చన్న అంచనాలను వారు వెలిబుచ్చుతుండటం గమనార్హం. దీంతో చాలారకాల వస్తు, సేవల దిగుమతులపై పెద్ద ఎత్తునే సుంకాలు తగ్గవచ్చని చెప్తున్నారు.




ప్రస్తుతం అమెరికా సుంకాల హెచ్చరికలు.. యావత్తు ప్రపంచ వాణిజ్యాన్నే వణికిస్తున్నాయి. ఇప్పటికే స్టాక్, కరెన్సీ, కమోడిటీ మార్కెట్లపై ఆ ప్రభావం కనిపిస్తున్నది చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలో ఆయా దేశాలతో పాటు భారత్ సైతం అమెరికాతో స్నేహపూర్వక వాతావరణానికి ప్రయత్నిస్తున్నది. ముఖ్యంగా చైనాతో వాణిజ్య యుద్ధానికి ట్రంప్ కాలుదువ్వుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న అవకాశాలను భారత్ అందిపుచ్చుకునేందుకు చొరవ చూపాలని మెజారిటీ ఆర్థిక నిపుణులు సలహా ఇస్తున్నారు. నిజానికి గ్లోబల్ మార్కెట్‌లో చైనాకు చెక్ పెట్టాలంటే భారత్‌ను ప్రోత్సహించడమే మార్గమని అమెరికా సైతం భావిస్తున్నది. దీంతో అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్యం బలోపేతంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తున్నది. మరోవైపు భారత్‌కు రక్షణపరమైన ఎగుమతుల్ని పెంచాలని అమెరికా చూస్తున్నది. అయితే ఇప్పుడు రష్యా నుంచే ఎక్కువగా ఇక్కడికి వస్తున్నాయి. ఫలితంగా రష్యాతో సంబంధాలు చెడకుండా ట్రంప్ మెప్పును పొందే పనిలో మోదీ సర్కారున్నట్టు చెప్తున్నారు. ఇక 2030 నాటికి ఇరు దేశాల వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు చేరాలని అటు అమెరికా, ఇటు భారత్ లక్ష్యంగా పెట్టుకున్నాయి. 2023లో ఇది 127 బిలియన్ డాలర్లే. పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలపై టారిఫ్‌లను మంగళవారం నుంచి విధించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నట్టు సమాచారం. అలాగే చైనా నుంచి వచ్చే దిగుమతులపై 10 శాతం యూనివర్సల్ టారిఫ్‌ను రెట్టింపు చేయాలని కూడా చూస్తున్నట్టు తెలుస్తున్నది. కాగా, అమెరికాలోకి ఎంతమాత్రం ఉపేక్షించని విధంగా మనుషుల అక్రమ రవాణా, ఔషధాల స్మగ్లింగ్ జరుగుతున్నదని, వీటికి అడ్డుకట్ట వేసేందుకు అధిక సుంకాలు ఒక్కటే మార్గమని ట్రంప్ అనుకుంటున్నారు.

## సొంతింట్లోంచి కోటి రూపాయలు
# కొట్టేసిన పదో తరగతి బాలుడు..

తల్లిదండ్రులు సంపాదించిన డబ్బులతో జల్సాలు చేస్తున్నాడు. చదివేది పదో తరగతే అయినా చెడు తిరుగుళ్లతో విపరీతంగా డబ్బులు ఖర్చు చేశాడు. అది గుర్తించిన తండ్రి పద్ధతి మార్చుకోమన్నాడు. ఇలాగే పిచ్చి వేషాలు వేస్తే ఆస్తిలో చిల్లి గవ్వ కూడా ఇవ్వనంటూ బెదిరించాడు. దీంతో తండ్రిపై పగ పెంచుకున్న బాలుడు స్నేహితుల సాయంతో సొంతింట్లోనే దొంగతనానికి పాల్పడ్డాడు. మొత్తంగా 80 లక్షల రూపాయల విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు సహా 20 లక్షల రూపాయల నగదును దోచేశాడు. చివరకు పోలీసులకు చిక్కి ఊచలు లెక్కబెడుతున్నాడు.

ఉన్నంతలో కొడుకును బాగా చూసుకోవాలనుకున్నాడు. అందుకే ఏ పనీ చెప్పకుండా అడిగినంత డబ్బు ఇచ్చాడు. అదే అతడు చేసిన తప్పు అయింది. తండ్రి ఇచ్చిన డబ్బులతో స్నేహితులతో కలిసి చెడు తిరుగుళ్లు ప్రారంభించాడు. విషయం గుర్తించిన తండ్రి వారితో స్నేహం మానేసి బుద్ధిగా ఉండమన్నాడు. కానీ బాలుడు మాత్రం ఇలాగే ఉంటానని తెగేసి చెప్పాడు. దీంతో ఆ తండ్రి నీకు ఇకనుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వను, పెద్దయ్యాక కూడా ఆస్తి పంచివ్వనని బెదిరించాడు. దీంతో నాన్నపై పగ పెంచుకున్న ఆ బాలుడు స్నేహితులతో కలిసి ఇంట్లోంచి కోటి రూపాయలు కొట్టేశాడు. చివరకు పోలీసులకు చిక్కి ఊచలు లెక్కబెడుతున్నాడు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఉత్తర ప్రదేశ్ కాన్పూర్‌లోని పాంకి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి.. బట్టలకు రంగులు వేసే వ్యాపారం చేస్తున్నాడు. అయితే ఇతడికి పదో తరగతి చదువుతున్న కుమారుడు కూడా ఉన్నాడు. ముందు నుంచి కుమారుడిపై ప్రేమ, కష్టం తెలియకుండా పెంచాలనే ఉద్దేశంతో గారాభంగా పెంచాడు. అడిగినన్ని డబ్బులు ఇవ్వడంతో.. బాలుడు చెడు సావాసాలకు అలవాటు పడ్డాడు. ఐదారుగురు స్నేహితులను వెంట పెట్టుకుని.. ఎప్పుడూ చిల్లరగా తిరిగేవాడు. విషయం గుర్తించిన తండ్రి కొడుకును మార్చుకోవాలనుకున్నాడు. ఈక్రమంలోనే ఓరోజు కూర్చోబెట్టి మాట్లాడాడు. పద్ధతి మార్చుకోమని వివరించాడు.

కానీ బాలుడు మాత్రం తనకు నచ్చినట్లే ఉంటానని చెప్పగా.. తండ్రి తీవ్ర కోపోద్రేకానికి గురయ్యాడు. ఇలాగే చేస్తే ఆస్తిలో చిల్లి గవ్వ కూడా ఇవ్వనని బెదిరించాడు. అంతేకాకుండా వీలునామా రద్దు చేసి ఇంటి నుంచి కూడా బయటకు పంపించేస్తానన్నాడు. దీంతో తండ్రిపై కోపం పెంచుకున్న బాలుడు... పగ తీర్చుకోవాలనుకున్నాడు. ఇదే విషయాన్ని స్నేహితులకు చెప్పి.. ఇంట్లోంచి డబ్బులు కొట్టేయాలని ప్లాన్ వేశాడు. పథకం ప్రకారం ఫిబ్రవరి 27వ తేదీన తన ఆరుగురు స్నేహితులను వెంట బెట్టుకుని ఇంటికి వెళ్లాడు. మొత్తంగా కోటి రూపాయల కొట్టేశాడు. ఇందులో 20 లక్షల రూపాయలు నగదు ఉండగా.. రూ.80 లక్షల విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు ఉన్నాయి.

ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు చోరీ కావడంతో.. సదరు వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా వ్యాపారి కుమారుడే ఈ చోరీకి పాల్పడ్డట్లు తెలిసింది. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా ఈ నిజం బయట పడగా.. పోలీసులు బాలుడిని అరెస్ట్ చేశారు. ఆపై జువైనల్ హోమ్‌కు తరలించారు.

అలాగే అతడికి సహకరించిన మరో నలుగురిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 4 లక్షల రూపాయల నగదు, 165 గ్రాముల బంగారం, 3 కిలోల వెండిని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను పట్టుకుంటామని.. గాలింపు చర్యలు చేపడుతున్నామని పోలీసులు వివరించారు. మిగిలిన సొత్తు ఆ ఇద్దరి దగ్గరే ఉండే అవకాశం ఉందని.. ఇప్పటికే ఇందులో ఇద్దరిపై గతంలోనే కొన్ని చోరీ కేసులు నమోదు అయినట్లు చెప్పుకొచ్చారు.

**బాలుడు చెడు సావాసాలకు అలవాటు పడ్డాడు. స్నేహితులను వెంట పెట్టుకుని.. ఎప్పుడూ చిల్లరగా తిరిగేవాడు. విషయం గుర్తించిన తండ్రి కొడుకును మార్చుకోవాలనుకున్నాడు. ఈక్రమంలోనే ఓరోజు పద్ధతి మార్చుకోమని వివరించాడు. కానీ బాలుడు మాత్రం తనకు నచ్చినట్లే ఉంటానని చెప్పగా.. తండ్రి తీవ్ర కోపోద్రేకానికి గురయ్యాడు. ఇలాగే చేస్తే ఆస్తిలో చిల్లి గవ్వ కూడా ఇవ్వనని బెదిరించాడు. అంతేకాకుండా వీలునామా రద్దు చేసి ఇంటి నుంచి కూడా బయటకు పంపించేస్తానన్నాడు. దీంతో తండ్రిపై కోపం పెంచుకున్న బాలుడు... పగ తీర్చుకోవాలనుకున్నాడు. ఇదే విషయాన్ని స్నేహితులకు చెప్పి.. ఇంట్లోంచి డబ్బులు కొట్టేయాలని ప్లాన్ వేశాడు. ఫిబ్రవరి 27వ తేదీన తన ఆరుగురు స్నేహితులను వెంట బెట్టుకుని ఇంటికి వెళ్లాడు. మొత్తంగా కోటి రూపాయల కొట్టేశాడు.**

# జనంపై దాడికి యత్నించిన ఏఐ రోబో..



రోబో సినిమాలో హీరో తయారు చేసిన రోబో ఎన్నో మంచి పనులకు ఉపయోగపడుతుంది. అయితే అదే రోబో చివరికి ఎంతో మంది ప్రాణాలు తీస్తుంది. అచ్చం అలాంటి సంఘటనే తాజాగా ఒకటి చోటు చేసుకుంది. భారీగా జనం గుమిగూడి ఉన్న ప్రాంతంలో ఉన్న ఓ ఏఐ రోబో.. అక్కడ ఉన్నవారిపై దాడి చేసేందుకు ప్రయత్నించింది. అయితే అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది ఆ రోబోను అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో మరోసారి రోబోలు అంటే జనం భయపడిపోతున్నారు. ఇంతకీ ఈ ఘటన ఎక్కడ, ఎలా జరిగింది అనేది ఈ స్టోరీలో చూద్దాం.

టెక్నాలజీ ఎంత డెవలప్ అయితే అంత ఉపయోగాలు ఉంటాయి. అయితే అదే స్థాయిలో ప్రతికూలతలు కూడా ఉంటాయి అనేది కొన్ని వర్గాలు చెప్పే మాట. ఇక ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోలను డెవలప్ చేయడానికి అనేక పరిశోధనలు, ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే మనిషి ఇలా టెక్నాలజీపై, యంత్రాలపై అధికంగా ఆధారపడి.. మానవజాతి అంతానికి నాంది పలుకుతున్నాడనే వాదనలు వినిపిస్తూనే ఉన్నాయి. అచ్చం వాటన్నింటి ఆధారంగానే రజినీకాంత్ హీరోగా గతంలో రోబో అనే సినిమా వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆ సినిమాలో మంచి కోసం రజినీకాంత్.. అచ్చం తన రూపంలో ఉండే ఒక హ్యూమనాయిడ్ రోబోను తయారు చేస్తారు. ఆ రోబో మంచి పనులు చేస్తుంది. కానీ విలన్ అందులోని సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయడంతో.. మనిషి లాగా ఉన్న ఆ రోబో.. ఒక్కసారిగా నరరూప రాక్షసుడిగా మారిపోయి.. మనుషుల ప్రాణాలు తీస్తుంది.

ఈ క్రమంలోనే తాజాగా జరిగిన ఓ సంఘటన మళ్లీ అలాంటి ఘటనను గుర్తు చేసింది. చైనాలో ఏర్పాటు చేసిన ఓ రోబో ఎగ్జిబిషన్‌లో ఆర్టిఫిషియల్ రోబో.. అక్కడికి వచ్చిన సందర్శకులను తీవ్ర భయకంపితులను చేసింది. ఆ ఎగ్జిబిషన్‌కు వచ్చిన వారిపైకి ఒక్కసారిగా దూసుకెళ్లి దాడి చేయబోయింది. దీంతో అక్కడ ఉన్న వారంతా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. వెంటనే అది గమనించిన అక్కడ ఉన్న భద్రతా సిబ్బంది.. ఆ రోబోను అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీనికి సంబంధించిన వీడియో క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. రోబోలు, టెక్నాలజీ విషయంలో ఉన్న భయాందోళనలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

ఇక ఆ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. మానవ జాతి అంతానికి ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ ఒక మొదటి అడుగులాగా అనిపిస్తోందని పేర్కొంటున్నారు. ఇవి రోబోలు కావని.. మనుషుల ప్రాణాలు తీసే జాలి, దయ లేని క్రూరమైన యంత్రాలు అంటూ నెటిజన్లు విరుచుకుపడుతున్నారు. ఇక ఇలాంటివి చూస్తుంటే.. భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోందని పేర్కొంటున్నారు.

ఈశాన్య చైనాలో ఫిబ్రవరి 9వ తేదీన రోబో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్‌లో యూనిట్రీ రోబోటిక్స్ కంపెనీకి చెందిన ఒక హ్యూమనాయిడ్ రోబోను కూడా తీసుకువచ్చారు. అయితే ఈ హ్యూమనాయిడ్ రోబో మనుషుల కదలికల గుర్తించి.. వాటికి అనుగుణంగా స్పందిస్తుంది. అంతేకాకుండా కొన్ని మాటలు కూడా మాట్లాడుతుంది. ఈ క్రమంలోనే ఆ హ్యూమనాయిడ్ ఏఐ రోబో.. ఒక్కసారిగా సందర్శకులపైకి దూసుకురావడం తీవ్ర కలకలం రేపుతోంది.

ఈ ఘటనపై రోబో ఎగ్జిబిషన్ నిర్వాహకులు స్పందించారు. రోబోలో ఏర్పడిన సాంకేతిక లోపం కారణంగానే ఈ ఘటన సంభవించిందని చెప్పారు. అయితే పూర్తిగా అన్ని పరీక్షలు చేయకుండానే.. హ్యూమనాయిడ్ రోబోను ఎగ్జిబిషన్‌కు ఎందుకు తీసుకువచ్చారంటూ సందర్శకులు ప్రశ్నించారు. ఎగ్జిబిషన్‌కు తీసుకువచ్చిన రోబోలకు సరైన భద్రతా పరీక్షలు చేయలేదంటూ ఆరోపించారు. సాఫ్ట్‌వేర్ బగ్ కారణం ఒకటే కాదని.. అందులో ఇంకా చాలా తప్పిదాలు ఉన్నాయని కొందరు టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# డ్యాన్స్ ఇరగదీసిన మోనాలిసా..



వైరల్ గర్ల్ మోనాలిసా పట్టిందల్లా బంగారమే అవుతోంది. ఇప్పటికే బాలీవుడ్ సినిమాలో ఆఫర్ దక్కించుకున్న ఈ తేనెకళ్ల సుందరి.. ఆ తర్వాత షోరూమ్ ఓపెనింగ్‌కు వెళ్లి అందరి దృష్టిని ఆకర్షించింది. అటు సినిమా అవకాశాల్లో ఉండగానే.. ఇటు ప్రమోషన్స్‌పైనా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆమె ఏకంగా విదేశాలకు వెళ్లింది. స్టేజ్‌పైనే ఐ లవ్ యూ చెప్పేసిన మోనాలిసా.. డ్యాన్స్‌తో ఇరగదీసింది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో పూసలు, రుద్రాక్ష దండలు అమ్ముకుంటూ సోషల్ మీడియాలో ఒక్కసారిగా సెన్సేషన్‌గా మారిన వైరల్ గర్ల్ మోనాలిసా భోంస్లే.. అప్పటినుంచి వరుసగా వార్తల్లో నిలుస్తోంది. ఇక బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా తీస్తున్న ది స్టోరీ ఆఫ్ మణిపూర్ చిత్రంలో కీలక పాత్రను దక్కించుకున్నప్పటి నుంచి మోనాలిసా పేరు దేశవ్యాప్తంగా మారుమోగిపోతోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఆమె కోజికోడ్ జిల్లాలో ఓ జ్యువెలరీ షాప్ ఓపెనింగ్‌కు వెళ్లిన మోనాలిసాను చూసేందుకు అక్కడికి భారీగా జనం తరలిరావడంతో ఆమె క్రేజ్ ఎంత ఉందో అర్థం అయిపోయింది. ఈ క్రమంలోనే తాజాగా ఇటీవల మహా శివరాత్రి సందర్భంగా ఆమె నేపాల్ పర్యటనకు వెళ్లారు. మహా శివరాత్రి పండగ వేళ.. బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రాతో కలిసి.. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోనాలిసా పాల్గొంది. ఇక ఆ కార్యక్రమానికి స్థానికంగా భారీగా జనం తరలివచ్చారు. నేపాల్‌లోని మైలాపూర్‌లో నిర్వహించిన మహా శివరాత్రి ఉత్సవాల్లో ఆమె ప్రదర్శన ఇచ్చింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై మొదట ప్రసంగించిన మోనాలిసా.. ఈ క్రమంలోనే అంతా ఎలా ఉన్నారంటూ అడిగింది.

ఆ తర్వాత ఐ లవ్ యూ అంటూ అక్కడికి వచ్చిన కుర్రకారును ఉత్సాహ పరిచింది. ఇక ఆ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను మోనాలిసా తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లో షేర్ చేయడంతో ఆ వీడియో ఇప్పుడు నెటిజన్లను తెగ ఆకర్షిస్తోంది. ఇక ఆ వీడియోకు నెటిజన్ల నుంచి హర్షం వ్యక్తం అవుతోంది. చాలా మంది నెటిజన్లు.. ఆమె తొందర్లోనే గొప్ప స్థాయికి వెళ్లిందని కొనియాడుతున్నారు. ఆమె డ్యాన్స్ బాగా చేసిందని.. ఇంకా ఉన్నత స్థితికి వెళ్లాలని ఆకాంక్షించారు. పేద కుటుంబం నుంచి వచ్చిన మోనాలిసాను అందరూ ప్రోత్సహించాలని పేర్కొంటూ కామెంట్లు పెడుతున్నారు.

**నుంచి మోనాలిసా పేరు దేశవ్యాప్తంగా మారుమోగిపోతోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఆమె కోజికోడ్ జిల్లాలో ఓ జ్యువెలరీ షాప్ ఓపెనింగ్‌కు వెళ్లిన మోనాలిసాను చూసేందుకు అక్కడికి భారీగా జనం తరలిరావడంతో ఆమె క్రేజ్ ఎంత ఉందో అర్థం అయిపోయింది. ఈ క్రమంలోనే తాజాగా ఇటీవల మహా శివరాత్రి సందర్భంగా ఆమె నేపాల్ పర్యటనకు వెళ్లారు. మహా శివరాత్రి పండగ వేళ.. బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రాతో కలిసి.. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోనాలిసా పాల్గొంది. ఇక ఆ కార్యక్రమానికి స్థానికంగా భారీగా జనం తరలివచ్చారు.**



# సీతాఫలం తింటే గుండెకి మంచిదా..

శరీరంలో ఐరన్ లోపం ఉన్నవారికి మేలు చేసే పండ్లలో సీతాఫలం కూడా ఒకటి. ఈ పండులో ఐరన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీంతో పాటు విటమిన్ సి, ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా ఈ పండు తింటే చాలా సమస్యలు దూరమవుతాయి.

సీతాఫలంలో పోషకాలు.. సీతాఫలంలో ఎన్నో విటమిన్స్, ఖనిజాలు ఉన్నాయి. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ కె, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్‌లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి ఇమ్యూనిటీని బలంగా చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. విటమిన్ ఎ కళ్ళు, ఎముకలు, ఇమ్యూనిటీకి మంచిది.



గుండెకి.. సీతాఫలంలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇందులో విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు రాకుండా కాపాడతాయి. రోజూ సీతాఫలం తింటే ధమనులు క్లీన్ అవుతాయి. గుండె జబ్బుల ప్రమాదం దూరమవుతుంది.

ఐరన్ కంటెంట్.. సీతాఫలంలో ఐరన్ కంటెంట్ ఇతర పండ్ల కంటే ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాముల సీతాఫలంలో 6.7 మిల్లీగ్రాములు ఉంటుంది. ఇది రోజువారీ అవసరమైన ఐరన్‌లో 36 శాతం ఉంటుంది. రోజూ సీతాఫలాన్ని తింటే శరీరంలో ఐరన్ లోపం తగ్గుతుంది. దీంతో రక్తహీనత వంటి సమస్యలు దూరమవుతాయి. అందుకే, ఐరన్ లోపంతో బాధపడేవారు ఈ పండు తినాలి.

క్యాన్సర్..క్యాన్సర్ సమస్యని దూరం చేసేందుకు హెల్దీ ఫుడ్స్ తీసుకోవాలి. అందులో భాగంగా యాంటీ ఆక్సిడెంట్స్, ఫైటో కెమికల్స్ ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్ డ్యామేజ్‌ని తగ్గిస్తాయి. ఇది క్యాన్సర్ అభివృద్ధిని నిరోధించడంలో సాయపడుతుంది. సీతాఫలం తింటే క్యాన్సర్ ఉన్నవారికి చాలా మంచిది. సీతాఫలంలో విటమిన్ ఎ, విటమిన్ బి6, విటమిన్ సి, జింక్, రాగి వంటి పోషకాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలు, మొటిమలు, అలర్జీలు, ఇతర చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి.


# జపనీస్ బనానా డైట్..



జపనీస్ బనానా డైట్.. ఇలా చేస్తే ఈజీగా బరువు తగ్గుతారట.. బరువు తగ్గడానికి చాలా మంది ట్రై చేస్తుంటారు. అందులో ఎన్నో డైట్స్ ఉన్నాయి. హెర్బల్ జ్యూస్‌లు, హెర్బల్ టీలు, సలాడ్స్ తినడం, ఫుడ్‌ని స్కిప్ చేయడం వంటివి చేస్తారు. వీటితో పాటు అరటిపండ్లు తింటే కూడా బరువు పెరుగుతారని అంటారు. కానీ, వీటిని ఎలా తింటే బరువు తగ్గుతారో ఇప్పుడు తెలుసుకుందాం.

ఉదయాన్నే అరటిపండ్లు.. జపాన్‌లో ఉదయాన్నే నీటిని తాగాలి. రూమ్ టెంపరేచర్‌లో ఉన్న నీరు. తర్వాత అరటిపండ్లతో అక్కడివారు వారి రోజుని ప్రారంభిస్తారు. ఉదయాన్నే వారి కడుపు నిండా ఈ పండుని తింటారు. 2, 3 అరటి పండ్లు తిన్నాక చాలా మందికి కడుపు నిండుగా ఉంటుంది.దీంతో రోజుకి సరిపడా పోషకాహారం అందినట్లుగా అవుతుంది. కడుపు నిండుగా ఉంటుంది. దీంతో ఎక్కువగా తినరు. కాబట్టి, బరువు తగ్గుతారు. వీటితో పాటు మరికొన్ని కూడా ఫాలో అవ్వాలి. 8 తర్వాత.. ఇక రాత్రి 8 తర్వాత ఎలాంటి ఫుడ్ తీసుకోవద్దు. ముఖ్యంగా స్వీట్స్ అస్సలు తినొద్దు. వీటితో పాటు పాలు, పాల ఉత్పత్తులు, ఆల్కహాల్, కెఫిన్‌కి దూరంగా ఉండాలి. రాత్రుళ్ళు తక్కువగా తింటే హాయిగా నిద్రపడుతుంది. దీంతో బాడీకి రెస్ట్ అందుతుంది. దీంతో పాటు నీరు కూడా ఎక్కువగా తీసుకోవాలి.









ఎలా పనిచేస్తుంది.. బరువు తగ్గడంలో ఉదయాన్నే అరటిపండు తిని, రాత్రుళ్ళు స్నాక్స్ తినకపోవడం అనేది మంచి ప్రభావాన్ని తీసుకొస్తుంది. అరటిపండులో ఫైబర్‌తో పాటు మంచి పోషకాలు ఉంటాయి. ఇవి హెల్దీగా ఉదయాన్నే బూస్ట్‌ని అందిస్తాయి. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది.

నిపుణుల ప్రకారం.. అయితే, ఉదయాన్నే అరటిపండు తినడం అందరికీ ఒకేలా ఉండదు. వ్యక్తి నుంచి వ్యక్తికి మారుతుంటాయి. అరటిపండ్లు పోషకాలతో నిండి ఉన్నప్పటికీ బ్రేక్‌ఫాస్ట్ బదులు తింటే పూర్తిగా పోషకాహారం అందినట్లు కాదు. ఇందుకోసం ఎక్కువ రకాల పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్, హెూల్ గ్రెయిన్స్ తినాలి. దీని వల్ల బరువు తగ్గుతారు. ఈ డైట్‌లో వర్కౌట్ చేయకపోయినా పర్లేదు. లేదు మీరు వాకింగ్, జాగింగ్ చేసినా బానే ఉంటుంది. హ్యాపీగా ఈ డైట్‌లో తింటూనే బరువు తగ్గండి.

# అన్‌వాంటెడ్ హెయిర్ దూరమవుతుంది

చాలా మందికి ఫేస్‌పై అన్ వాంటెడ్ హెయిర్ ఉంటుంది. ఇది చూడ్డానికి ఇబ్బందిగా ఉంటుంది. ఈ సమస్యని దూరం చేయాలంటే కొన్ని ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో చూద్దాం. మగవారికి గడ్డం పెరగడం కామన్. అది వారికి అందంగా ఉంటుంది. కానీ, కొంతమంది ఆడవారికి హార్మోన్స్ ప్రాబ్లమ్ వల్ల చాలా మందికి అవాంఛిత





రోమాలు వస్తాయి. గడ్డం దగ్గర పెదవుల పైన ఇలా వస్తుంటుంది. దీని వల్ల వారికి ఇబ్బందిగా ఉంటుంది. ఆ సమస్యని దూరం చేసేందుకు ప్రతిసారి పార్లర్స్ వెళ్తుంటారు. కానీ, కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో తెలుసుకోండి.

చిన్నారులలో నమ్మకం మరియు భద్రతా భావం కలిగించడం ఎలా..!

కారణాలు.. చాలా మందికి హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్, జన్యుశాస్త్రం కారణంగా అవాంఛిత రోమాలు వస్తుంటాయి. వీటిని దూరం చేసేందుకు ఇంటి చిట్కాలు కూడా ఉన్నాయి.

బొప్పాయి మాస్క్.. బొప్పాయి, పసుపు మాస్క్ కూడా జుట్టు కుదుళ్ళని బలహీనపరుస్తుంది. కాబట్టి, దీనిని కూడా వాడొచ్చు. పండిన బొప్పాయి పండుని పేస్టులా చేయండి. ఇందులో పసుపుతో కలపి మాస్క్‌లా చేయండి. దీనిని ఫేస్‌పై అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే ఉంచి క్లీన్ చేయండి. షుగర్, లెమన్ స్క్రబ్.. చక్కెర, నిమ్మరసంతో తయారు చేసిన స్క్రబ్ కూడా చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. ముఖంపై వెంట్రు కల్ని దూరం చేస్తుంది. ఈ ప్యాక్ కోసం చక్కెర, నిమ్మరసాన్ని బాగా మిక్స్ చేయండి. దీనిని ముఖంపై స్క్రబ్ చేయండి. కాసేపటి తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి.

ఎగ్ మాస్క్.. చర్మాన్ని బిగుతుగా మార్చే గుణాలు గుడ్డులో ఉన్నాయి. గుడ్డులోని తెల్లసొనలో కొద్దిగా చక్కెర పిండి, మొక్కజొన్న పిండి వేసి మాస్క్‌లా వేయండి. ముఖానికి అప్లై చేసి ఆరిన తర్వాత పీల్ మాస్క్‌లా తీసేయండి. దీని వల్ల ఫేషియల్ హెయిర్ దూరమై చర్మం ఎక్స్‌ఫోలియేట్ అవుతుంది. అన్ వాంటెడ్ హెయిర్‌ని రిమూవ్ చేయడంలో ఈ రెండు కూడా చాలా బాగా పనిచేస్తాయి. పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. పాలు ఎక్స్‌ఫోలియేట్‌గా పనిచేస్తాయి. ఈ రెండింటిని కలిపి సమస్య ఉన్న దగ్గర అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే ఉంచి గోరువెచ్చని నీటితో క్లీన్ చేసుకోండి.


ఓట్స్, అరటిపండు.. ఓట్స్‌లో అరటిపండు కలపాలి. దీనిని స్క్రబ్‌లా చేయొచ్చు. ముందుగా ఈ రెండింటిని బాగా కలపి ముకానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# ఈ ప్యాక్, ఆయిల్ అప్లై చేస్తే జుట్టు రాలడం తగ్గుతుంది..

పొడవైన, నల్లని వెంట్రుకలు అంటే అందరికీ ఇష్టమే. కానీ, నేటి కాలంలో చాలా కారణాల వల్ల జుట్టు రాలుతుంది. చిన్న వయసులోనే జుట్టు తెల్లబడడం, రాలిపోవడం వంటి సమస్యలు వస్తున్నాయి. మగవారిలో, ఆడవారిలోనూ ఈ సమస్య కామన్‌గా మారింది. ఈ సమస్యని తగ్గించేందుకు నూనెలు, షాంపూలు మారుస్తుంటారు. అలా కాకుండా కొన్ని ఇంటి చిట్కాలు వాడొచ్చు. అవేంటో తెలుసుకోండి.


ఉల్లిపాయ.. ఉల్లిపాయలో ఎన్నో గొప్ప గుణాలు ఉన్నాయి. అవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కేవలం ఆరోగ్యానికే కాదు.. అందానికి కూడా ఉల్లిపాయ హెల్ప్ చేస్తుంది. జుట్టు





రాలే

సమస్యకి ఉల్లి చెక్ పెడుతుంది. అందుకోసం ఏం చేయాలో తెలుసుకోండి. తయారీ విధానం.. ముందుగా మీడియం సైజ్‌లో ఉన్న రెండు ఉల్లిపాయ తొక్క తీసి నాలుగు



ముక్కలుగా చేయాలి. వీటిని మిక్సీజార్‌లో వేయాలి. అరగ్లాసు నీరు పోసి పేస్టులా చేయాలి.దీనిని తలకి, స్కాల్ప్, జుట్టు కుదుళ్ళకి అప్లై చేయాలి. వేళ్ళతో బాగా మసాజ్ చేయాలి. అరగంట



పాటు ఆరనివ్వాలి. తర్వాత కెమికల్స్ లేని సాంపూతో జుట్టుని క్లీన్ చేయండి.

కరివేపాకు.. కరివేపాకులో ఎక్కువగా ప్రోటీన్, బీటా కెరోటిన్స్ ఉంటాయి. ఇవి జుట్టు రాలడాన్ని తగ్గించడంలో కీ రోల్ పోషిస్తాయి. కాబట్టి, వీటిని హెయిర్ ప్యాక్స్, ఆయిల్‌లా ప్రిపేర్ చేసి వాడితే జుట్టు రాలడం తగ్గుతుంది.

ఏం చేయాలంటే.. ముందుగా చిన్న పాన్ తీసుకుని మూడు, నాలుగు టేబుల్ స్పూన్ల కొబ్బరినూనెని వేడి చేయండి. ఆ తర్వాత నూనెలో కరివేపాకు వేసి మరిగించండి. తర్వాత గ్యాస్ స్టౌ ఆఫ్ చేయాలి. తర్వాత



నూనెని చల్లారనివ్వండి. ఈ నూనెని వడకట్టి తర్వాత జుట్టుకి అప్లై చేయాలి. రెండు చేతులతో మసాజ్ చేయాలి. తర్వాత గంట పాటు అలానే ఉండి మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.

ఉసిరి.. మనందరికీ తెలిసినట్లుగా ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది స్కాల్ప్ రక్త ప్రసరణ పెంచుతుంది. జుట్టు సమస్యల్ని దూరం చేస్తుంది.

ఆయిల్ మసాజ్.. తలస్నానాకి ముందు తలకి కొబ్బరినూనె రాయండి. బాగా జుట్టుని మసాజ్ చేయండి. దీని వల్ల రక్త ప్రసరణ అందుతుంది. దీని కారణంగా వెంట్రుకలకి పోషణ అందుతుంది. దీంతో జుట్టు పెరుగుతుంది. రాలడం తగ్గుతుంది.

# అచ్చు రెస్టారెంట్ దానిలా ఉంటుంది..!



ఈ టిప్స్ ఫాలో అయితే.. మీ కూరల్లో గ్రేవీ చిక్కగా వస్తుంది, అచ్చు రెస్టారెంట్ దానిలా ఉంటుంది..!

రెస్టారెంట్ కర్రీస్.. థిక్ గ్రేవీతో, మంచి కలర్‌తో చూడగానే తినేయాలని అనిపిస్తాయి. ఇంట్లో వండినప్పుడు ఎంత ట్రై చేసినా అలారావు. కొన్నిసార్లైతే.. చిక్కటి గ్రేవీ కోసం ట్రై చేస్తే.. పలుచగా, జారుడుగా వస్తుంటుంది. మన కష్టం అంతా వృథా అయిపోతుంది. కూర వండేప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే.. గ్రేవీ చిక్కగా, టేస్టీగా వస్తుంది.

జీడి పప్పుతో.. పనీర్ గ్రేవీ, కాజూ మసాలా, ఆలూ మసాలా, చికెన్ మసాలా, పన్నీర్ మటర్ మసాల వంటి రిచ్ గ్రేవీ కూరలు వేండేప్పుడు జీడిపప్పు పేస్ట్‌ని ఉపయోగించండి. దీనిలో కొన్ని జీడిపప్పుల్ని వేయించుకొని మెత్తటి పేస్ట్‌లా చేసుకొని కూర ఉండికేప్పుడు తిప్పుతూ మిక్స్ చేసేయండి. ఇది కర్రీ టేస్ట్ కూడా పెంచుతుంది, ఆరోగ్యానికి కూడా మంచిది. జీడిపప్పుకు బదులుగా.. బాదం, గుమ్మడి, నువ్వులు, పల్లీలు కూడా వాడుకోవచ్చు.

పెరుగుతో.. కొన్ని రకాల మసాల కూరల్లో.. పెరుగు, ఫ్రెష్ క్రీమ్‌లను వాడి చిక్కటి గ్రేవీ తీసుకురా వచ్చు. ఒక బౌల్‌లో చిక్కటి పెరుగు తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కూరలో వేసి కలపాలి. కలిపే ముందు గ్యాస్ సిమ్‌లో పెట్టుకుంటే.. పెరుగు తరకలుగా రాకుండా ఉంటుంది. దీనిలో కొద్దిగా మసాలా, కారం వేస్తే గ్రేవి చిక్కగా రుచికరంగా వస్తుంది. పెరుగు కర్రీకి మంచి మైల్డ్ టేస్ట్ తీసుకొస్తుంది.

శనగపిండి కలపొచ్చు.. కూర గ్రేవి చిక్కగా మారడానికి.. రెండు టేబుల్‌స్పూన్ల వేయించిన శెనగపిండిని ఒక గిన్నెలో తీసుకొని నీళ్లు పోస్తూ, ఉండలు కట్టకుండా మరీ చిక్కగా కాకుండా, మరీ జారుడుగా కాకుండా కలుపుకోవాలి. ఆపై దీన్ని ఉడుకుతున్న కూరలో వేసి బాగా కలపాలి. శనగపిండి కూర టేస్ట్‌ను కూడా పెంచు తుంది. శనగ పిండి ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. టమాటాతో.. ఒక ప్యాన్‌లో కొద్దిగా నూనె వేసి కొన్ని ఉల్లిపాయ ముక్కలు, వెల్లుల్లి రెబ్బల్ని దోరగా వేయించాలి. ఆపై ఒక బౌల్ టొమాటో ముక్కల్ని వేసి.. ఓసారి కలిపి మూత పెట్టి మగ్గనివ్వాలి. బాగా మగ్గిన తర్వాత వీటిని పూర్తిగా చల్లారనిచ్చి మిక్సీ పట్టుకుంటే.. రుచికరమైన టొమాటో ప్యూరీ సిద్ధం. ఇలా తయారుచేసిన ప్యూరీని ఏ కర్రీలోనైనా నేరుగా వాడేయచ్చు. ఇది కూరకు రిచ్ లుక్, గ్రేవీని కూడా తీసుకొస్తుంది.

# పిల్లలకి రాత్రిపూట జ్వరం రాకుండా ఉండేందుకు..





పిల్లలకి రాత్రిపూట జ్వరం రాకుండా ఉండేందుకు ఏం చేయాలంటే.. వాతావరణంలో మార్పులు రావడం వల్ల చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఈ టైమ్‌లో పెద్దలకే కాదు పిల్లలకి కూడా సమస్యలు వస్తాయి. అందులో భాగంగా పిల్లలు జలుబు, జ్వరం వస్తుంటుంది. ముఖ్యంగా రాత్రుళ్ళు జ్వరం ఎక్కువగా వస్తుంది. దీనికి గల కారణాలు ఏంటో తెలుసుకుందాం.

కారణాలు.. సాధారణంగా పిల్లలకి రాత్రి పూట జ్వరం రావడానికి ఇన్ఫెక్షన్ కారణమవ్వొచ్చు. న్యుమోనియా, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా పిల్లలకి రాత్రి జ్వరం వస్తుంది. అదనంగా శ్వాసకోశ ఇన్ఫెక్సన్ కారణంగా పిల్లలకి జ్వరం వస్తుంది. నిపుణుల ప్రకారం, కొంతమంది పిల్లలకి రాత్రి జ్వరం వస్తే మరికొంతమందికి మధ్యాహ్నం రాత్రి కూడా ఫీవర్ ఉంటుంది. పిల్లలకి 2 నుండి 3 రోజుల పాటు ఎక్కువ జ్వరం ఉంటుంది. కొంతమంది పిల్లలకి రాత్రి, మధ్యాహ్నం జ్వరం వస్తుంది. ఈ సమయంలో ముక్కు కారటం, గొంతు నొప్పి, ఎరుపు, అసౌకర్యం, చిరాకు ఉంటుంది.

జీర్ణ సమస్యలు.. జీర్ణ కోశ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా జ్వరమొస్తుంది. అతిసారం వంటి సమస్యలు ఉంటే రాత్రి పూట జ్వరం వస్తుంది.

చెవి ఇన్ఫెక్షన్స్.. చెవి ఇన్ఫెక్షన్ కారణంగా పిల్లలకి జ్వరం వస్తుంది. ఇన్ఫెక్షన్స్ పెరిగేకొద్దీ ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఇది పిల్లల్లో జ్వరానికి కారణమవుతుంది. అందుకే రాత్రిపూట జ్వరం వస్తుంది.

దంతాలు.. పిల్లలకి పళ్ళు వచ్చేటప్పుడు కూడా జ్వరమొస్తుంది. ఈ కాలంలో పిల్లల నిద్ర సమయం మారుతుంది. దీని కారణంగా రాత్రిపూట జ్వరం ఎక్కువగా నిద్ర వస్తుంది. ఇబ్బందిగా కూడా ఉంటుంది.పిల్లలకి 2 నుండి 3 రోజుల పాటు ఎక్కువ జ్వరం ఉంటుంది. కొంతమంది పిల్లలకి రాత్రి, మధ్యాహ్నం జ్వరం వస్తుంది. ఈ సమయంలో ముక్కు కారటం, గొంతు నొప్పి, ఎరుపు, అసౌకర్యం, చిరాకు ఉంటుంది.



ఎలా తగ్గించాలి.. పిల్లలని శుభ్రంగా ఉంచండి. వారికి కూడా క్లీన్‌గా ఉండడం నేర్పించండి. బయటి నుండి వచ్చాక చేతులు, కాళ్ళు కడగడం, భోజనం చేసే ముందు సబ్బుతో చేతుల కడుక్కోవడం ముఖ్యం. పిల్లల వయసు ప్రకారం క్రమం తప్పకుండా టీకాలు వేయండి. దీనికోసం డాక్టర్‌ని కనుక్కోవచ్చు. దగ్గు, జలుబు, జ్వరం, మరేదైనా ఇన్ఫెక్షన్ ఉన్న పిల్లల దగ్గర్నుంచి దూరంగా ఉంచండి. పిల్లల గదిని ప్రశాంతంగా ఉంచండి. హ్యాపీగా నిద్రపోనివ్వండి. పిల్లల ఆహారంలో అవసరమైన మార్పులు చేయండి. పౌష్ఠికాహారాన్ని ఇవ్వండి. దీని వల్ల ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి. జ్వరం ఎక్కువ రోజులు వస్తే రెగ్యులర్‌గా చెక్ చేయండి.

## నన్ను కలిసే టైమ్ నీకు ఉండదన్నారు..





విలక్షణ నటనతో అన్ని భాషల్లోనూ అగ్రనటుడిగా ఎదిగారు ప్రకాష్‌రాజ్. పెద్ద సినిమాలైనా, చిన్నసినిమాలైనా కీలక పాత్ర ఉందంటే దర్శక నిర్మాతలు ముందుగా ఆయనవైపే చూస్తారు. అయితే అందివచ్చిన అవకాశాలను చేజేతులా పుచ్చుకుని అగ్రనటుడిగా ఎదిగారు. అయితే ప్రకాష్‌రాజ్ ఈ స్థాయికి వస్తారని ఎప్పుడో చెప్పారట ఓ సీనియర్ హీరో. ఆయన మరెవరో కాదు అందాల నటుడు శోభన్‌బాబు. అవును ఈ విషయాన్ని ప్రకాశ్‌రాజ్ గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.

తన నటనతోనే కాదు, అందంతోనూ ఆనాటి అమ్మాయిల హృదయాలను దోచిన నటుడు శోభన్‌బాబు. అందుకే ఆయన్ని అందరూ 'సోగ్గాడు' అని పిలిచేవారు. ఆ కాలంలో హీరోయిన్లు ఆయనతో ఒక్క సినిమాలో అయినా నటించాలని ఉవ్విళ్లూరేవారు. వందల చిత్రాలు చేసిన అనుభవం ఆయన సొంతం. ఎంతోమంది నటులు శోభన్‌బాబు సినిమాలతోనే పరిచయమయ్యారు. అలాంటి అగ్రనటుడు ఎదుటి వ్యక్తిలో ఎలాంటి ప్రతిభ ఉందో కనిపెట్టకుండా ఎలా ఉంటారు. ఈ నేపథ్యంలోనే ప్రకాష్‌రాజ్ పెద్ద నటుడు అవుతారని ఎప్పుడో 30 ఏళ్ల క్రితమే ఆయన ఊహించి ఇదే విషయాన్ని ప్రకాశ్‌రాజ్‌కే చెప్పారంట.

'1995లో వచ్చిన 'దొరబాబు' సినిమాలో నేను శోభన్‌బాబు గారితో కలిసి నటించాను. అప్పుడప్పుడే ఇండస్ట్రీలోకి వచ్చినవాణ్ణి కావడంతో కాస్త అత్యుత్సాహంతో ఉండేవాణ్ణి. యాక్షన్ సన్నివేశాల్లో నా ఆవేశం చూసి ప్రకాష్.. నటనే కదా, ఎందుకంత తొందర, కాస్త నిదానం అని చెప్పేశారు. ఓ రోజు ఆయన నన్ను దగ్గరికి పిలిచి 'ప్రకాష్ నువ్వు రెండేళ్ల తర్వాత నన్ను మళ్లీ మీట్ అవ్వు అన్నారు. అందేటి గురువుగారు రెండేళ్ల తర్వాత కలవమని ప్రత్యేకంగా ఇప్పుడు చెబుతున్నారు. మీరు చెప్పినట్లే కచ్చితంగా కలుస్తా అని అన్నాను. ఆయనప్పుడు నువ్వు నన్ను కలవలేవు. ఎందుకంటే అప్పటికి నువ్వు చాలా బిజీ ఆర్టిస్టువి అయిపోతావ్ అని చెప్పారు. 'ఆయన చెప్పినట్టుగానే రెండేళ్ల తర్వాత నేను చాలా బిజీ అయిపోయాను. ఆయన ఎదురైనప్పుడు గురువుగారూ, మీరు చెప్పిందే నిజమైంది, మిమ్మల్ని కలవలేకపోయాను. అంత బిజీగా ఉన్నా' అని చెప్పా. నీ టాలెంట్ చూసే ఆ రోజు ఆ మాట చెప్పా. ఆయన ఆశీర్వాదం తోనే ఇక్కడికి వరకు వచ్చాను' అంటూ శోభన్ బాబుతో తనకున్న అనుబంధా న్ని గుర్తుచేసుకున్నారు ప్రకాశ్‌రాజ్.

## మైండ్ సెట్ మార్చుకోండి..



నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'అర్జున్ S/O వైజయంతి'. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సీనియర్ నటి విజయశాంతి కీలక పాత్రలో నటించింది. శుక్రవారం ఏప్రిల్ 18న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ అయింది. తల్లీ కొడుకుల సెంటిమెంట్ నేపథ్యంలో ఈ ఎమోషనల్ యాక్షన్ డ్రామా తెరకెక్కింది. దీనికి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. అదే సమయంలో ఓ వర్గం ప్రేక్షకుల నుంచి నెగెటివ్ టాక్ వచ్చింది. దీనిపై తాజాగా విజయశాంతి స్పందించారు. వాంటెడ్ గా నెగెటివ్ చేస్తున్నారుని, ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమా సక్సెస్ మీట్ ని హైదరాబాద్ లో నిర్వహించారు. దీనికి కళ్యాణ్ రామ్, విజయశాంతి, శ్రీకాంత్ తో సహా ఇతర నటీనటులు, దర్శక నిర్మాతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ.. "సినిమా గురించి రివ్యూలలో మంచి మాటలు రాసిన వారందరికీ ధన్యవాదాలు. రెండు రాష్ట్రాల ప్రజలకు ప్రాదాభివందనాలు. ఈ సినిమా ఇంత మంచి హిట్ అయిదంటే ఆ క్రెడిట్ అంటా ప్రజలకే ఇవ్వాలి. జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను. ఈ సినిమాలోని క్లైమాక్స్ ని ఇంకో హీరో అయితే కచ్చితంగా ఒప్పుకునేవాడు కాదు. ఫ్యాన్స్ ఒప్పుకుంటారా? ఇమేజ్ ఏమైపోతుంది? అని రకరకాల ఆలోచనలు చేస్తారు. కానీ కళ్యాణ్ రామ్ అంత రిస్క్ చేసుకొని ఆ సీక్వెన్స్ చేసాడు. ఆయనకు నిజంగా హ్యాట్సాఫ్ చెప్పాలి. మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణులకు థ్యాంక్స్" అని అన్నారు.

"దేవుడి దయ వల్ల ఈ సినిమా ప్రజలకి నచ్చింది. అందరూ ఫోన్ చేసి సినిమా చాలా బాగుందని చెబుతున్నారు. మన ఎంత కష్టపడినా, దానికి తగ్గ రిజల్ట్ వచ్చినప్పుడు చాలా ఆనందంగా ఉంటుంది. మహిళలు ఈ సినిమాని బాగా ఆదరిస్తున్నారు. ఒక తల్లి కోసం చేసిన సినిమా ఇది. రోజు రోజుకూ ఈ సినిమా గ్రాఫ్ పెరుగుతూ వెళ్తోంది. కొంతమంది డిస్టర్బ్ చేయడానికి రెడీగా ఉంటారు. అది వాళ్ళ సంస్కారం. దానికి మనం ఏం చేయలేం. దాన్ని శాడిజం అంటారో ఇంకేమంటారో నాకు తెలియదు. కొన్ని కోట్లు ఖర్చు చేసి సినిమాలు చేస్తున్న నిర్మాతలకు, కష్టపడి చేస్తున్న హీరోలకి, టెక్నిషియన్స్ కి అది చిన్న అసౌకర్యం కలిగించే విషయం అవుతుంది. ఎవరినైనా ఇలా బాధ పెట్టడం కరెక్ట్ కాదు"

"కొందరు వాంటెడ్ గా నెగెటివ్ చేస్తున్నారు. నేను చూస్తున్నాను. వింటున్నాను. ఇది మంచి పద్ధతి కాదు. ఏ హీరో సినిమా అయినా సరే ఇలా నెగెటివ్ గా మాట్లాడటం మంచిది కాదు. సినిమా ఆడాలని మేమంతా కోరుకుంటాం. బాగున్న సినిమాకి బాలేదని, బాలేని సినిమాకి బాగుందని రాస్తున్నారు. ఇది కరెక్ట్ కాదు. ఎవరెవరు ఈ తప్పులు చేసున్నారో వారంతా దయచేసి మైండ్ సెట్ మార్చుకోండి. ఇండస్ట్రీని బ్రతకనివ్వండి. చిన్న సినిమా అయినా, పెద్ద సినిమా అయినా.. ఎన్నో ఆశలతో ఇండస్ట్రీకి వస్తారు. వారిని ఆశీర్వదించండి. సినిమా నచ్చకపోతే వదిలేయండి"

"సినిమాని ఖూనీ చేయాలని కొంతమంది దృష్ట శక్తులు ప్రయత్నిస్తున్నాయి. వాళ్ళకి నేను వార్నింగ్ ఇస్తున్నా.. ఇలాంటివి ఆపండి. థియేటర్లో ప్రేక్షకులు అద్భుతంగా ఉందని పాజిటివ్ గా చెబుతున్నప్పుడు, మీకు నెగెటివ్ గా మాట్లాడి పైశాచిక ఆనందం పొందవద్దు. మనస్ఫూర్తిగా దీవించడం నేర్చుకోండి. మీ వెనకాల ఎవరైనా గెలుకుతూ, మైండ్ వాష్ చేస్తూ ఉంటే.. వారికి చెంచాగిరి చేసుకోండి. కానీ సినిమాని నాశనం చేయాలని ట్రై చేయకండి. ఇది మంచి పద్ధతి కాదు. అలాంటి వారిని జీవితంలో క్షమించకూడదు. అందుకే ఈ చీప్ పనులు మానుకొని, కంట్రోల్ లో ఉండండి. సినీ ఇండస్ట్రీని బ్రతికించండి" అని విజయశాంతి ఘాటుగా మాట్లాడారు.



## నెలసరి ఇబ్బందిపై జాన్వీ కామెంట్స్

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ 'దేవర' సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం 'పెద్ది' చిత్రంలో రామ్ చరణ్ సరసన హీరోయిన్ గా నటించింది. ఏ విషయాన్నైనా నిర్భయంగా మాట్లాడే జాన్వీ.. ఓ ఇంటర్వ్యూలో తన ఫస్ట్ పీరియడ్ అనుభవం గురించి మాట్లాడింది. మహిళలు నెలసరి సమయంలో మానసికంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటారని, తాను కూడా విపరీతమైన పెయిన్ అనుభవిస్తానని తెలిపింది.

పీరియడ్స్ అనేవి స్త్రీలలో ప్రతి నెల జరిగే ఒక సహజ ప్రక్రియ. నెలసరి సమయంలో మహిళలు శారీరకంగా, మానసికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటారు. అది నేచురల్ గా జరిగే విషయమే అయినప్పటికీ.. నెలసరి సమస్య గురించి ఓపెన్ గా మాట్లాడటానికి సంకోచిస్తుంటారు. సిగ్గుపడుతుంటారు. కానీ ఇటీవల కాలంలో పలువురు హీరోయిన్లు బహిరంగంగా తమ పీరియడ్స్ అనుభవాన్ని వెల్లడిస్తున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కూడా నెలసరి సమస్యపై ఓపెన్ గా మాట్లాడింది. తనకు కూడా పీరియడ్ మూడ్ స్వింగ్స్ ఉన్నాయని, ఆ పెయిన్ అనుభవించేవారికి మాత్రమే అది తెలుస్తుందని తెలిపింది. జాన్వీ కపూర్ ఓ ఇంటర్వ్యూలో తన ఫస్ట్ పీరియడ్ అనుభవాన్ని పంచుకుంది. తనకు పీరియడ్స్ టైంలో విపరీతమైన మూడ్ స్వింగ్స్ వస్తాయని, తన మాట తీరుని బట్టి తాను నెలసరిలో ఉన్నానని ఎదుటి వారికి అర్థమైపోతుందని చెప్పింది. తాను మాట్లాడే విధానాన్ని బట్టే నెలసరి సమయమా అని అడుగుతారని, ఆ ప్రశ్న అడిగే విధానమే ఒక్కోసారి బాధను కలిగిస్తుందని తెలిపింది. పీరియడ్ పెయిన్ ను అర్థం చేసుకున్నవాళ్లు మాత్రం రెస్ట్ తీసుకోమని సలహాలిస్తారని చెప్పింది.

నెలసరి బాధ అనుభవించేవారికి మాత్రమే తెలుస్తుందన్నారు జాన్వీ కపూర్. పీరియడ్స్ సమయంలో మహిళలు పడే బాధను వర్ణించలేమని, ఆ బాధను పురుషులు ఒక్క నిమిషం కూడా భరించలేరని చెప్పింది. ఒకవేళ మగవాళ్లకు పీరియడ్స్ వస్తే ఆ పెయిన్ కి ఎన్ని అణు యుద్ధాలు జరిగేవో అని జాన్వీ వ్యాఖ్యానించింది. ఎప్పుడైనా సినిమా షూటింగ్స్ తో బిజీగా ఉన్నప్పుడు పీరియడ్స్ వస్తే ఆ పెయిన్ పెద్దగా అనిపించడం లేదని.. కానీ అదే ఇంట్లో ఫ్రీగా ఉన్నప్పుడు, ఏదైనా యాడ్ షూటింగ్ లేదా ఈవెంట్ కి వెళ్ళినప్పుడు మాత్రం చాలా పెయిన్ గా అనిపిస్తుందని జాన్వీ తెలిపింది.

పీరియడ్ మూడ్ స్వింగ్స్ కారణంగా కండరాల నొప్పి వచ్చినట్లు అనిపించిందని, ఒకానొక దశలో ముక్కు నుంచి రక్తం కారేదని, ఒకసారి పార్టీలో ఉన్నప్పుడు విపరీతంగా రక్తం కారిందని జాన్వీ కపూర్ వెల్లడించింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది ఓల్డ్ వీడియో అయినప్పటికీ, ఇప్పుడు మళ్ళీ చక్కర్లు కొడుతోంది. నెలసరి గురించి ఓపెన్ గా, ఇంత ధైర్యంగా మాట్లాడిందని నెటిజన్లు జాన్వీని ప్రశంసిస్తున్నారు. దివంగత అతిలోక సుందరి కూతురు జాన్వీ కపూర్.. 'ధడక్' సినిమాతో హీరోయిన్ గా బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. 'దేవర 1' చిత్రంతో టాలీవుడ్ లోప్ అడుగుపెట్టింది. జూనియర్ ఎన్టీఆర్ సరసన తంగం పాత్రలో అలరించింది. ఇప్పుడు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. అలానే 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' 'పరం సుందరి' వంటి రెండు హిందీ చిత్రాలు చేస్తోంది.

## అరడజను చిత్రాలు లైన్లో పెట్టిన కార్తి..

కోలీవుడ్ స్టార్ సూర్య తమ్ముడిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినా తమిళ, తెలుగు ఇండస్ట్రీల్లో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నాడు కార్తి. తొలిచిత్రం 'యుగానికి ఒక్కడు' తోనే తానేంటో నిరూపించుకుని తర్వాత ఆవారా, ఖాకీ, ఖైదీ, సర్దార్, ఊపిరి చిత్రాలతో ఓ రేంజ్‌కి వెళ్లాడు. ముఖ్యంగా ఖైదీ, సర్దార్ చిత్రాలు ఆయన కెరీర్లోనే ఓ మైలురాయిగా నిలిచిపోయాయి. ఇక తొలిసారి తెలుగులో యాక్ట్ చేసిన 'ఊపిరి'లో నాగార్జున కలిసి పోటాపోటీగా నటించాడు. ఈ మధ్యలో వచ్చిన కార్తీ 25వ చిత్రం 'జపాన్' మాత్రం డిజాస్టర్ కాగా... ఆ తర్వాత వచ్చిన 'సత్యం సుందరం' మూవీలో సెంటిమెంటుతో ప్రేక్షకుల్ని ఏడిపించేశాడు.



జయాపయాలతో సంబంధం లేకుండా వరుస సినిమాలను లైన్లో పెడుతున్నాడీ స్టార్ హీరో. ప్రస్తుతం అతడి చేతిలో నాలుగు ప్రాజెక్టులు ఉండగా.. మరో రెండు చర్చల దశలో ఉన్నాయి. ప్రస్తుతం అతడు నటించిన 'వా వాతియార్' మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది. ఈ మూవీ త్వరలోనే రిలీజ్ కానుంది. ఇక 'సర్దార్'కు సీక్వెల్‌గా 'సర్దార్ 2' రానుంది. దీని షూటింగ్ తుది దశకు చేరుకుంది. దీని తర్వాత తమిళ అనే డైరెక్టర్‌తో ఓ మూవీ చేయనున్నాడు. ఆ తర్వాత లోకేష్ కనగరాజ్ డైరెక్షన్లో 'ఖైదీ 2' పట్టాలెక్కనుంది. వీటితో పాటు సుందర్ సి దర్శకత్వంలో మరో ప్రాజెక్టుకి కార్తి పచ్చజెండా ఊపేశాడట.

కోలీవుడ్‌లో దర్శక నిర్మాతగానే కాకుండా నటుడుగానూ రాణిస్తున్నాడు సుందర్ సి. 'అరణ్మనై' ఫ్రాంచైజీలో దెయ్యాలు, ఆత్మల కథలతో సినిమాలు చేస్తూ వరుస హిట్లు అందుకుంటున్నాడు. ఎప్పుడో 12 ఏళ్ల క్రితం విశాల్‌తో తీసిన 'మదగజరాజా' మూవీ మొన్న సంక్రాంతికి విడుదలైన హిట్టు బొమ్మగా నిలిచింది. ఇక సీనియర్ కమెడియన్ వడివేలుతో తెరకెక్కించిన 'గ్యాంగర్స్' మూవీ విడుదలకు సిద్ధమవుతోంది. దీంతో పాటు నయనతారతో 'మూకుతి అమ్మన్ 2' తీస్తున్నాడు. ఈ చిత్రం గతంలో వచ్చిన 'మూకుతి అమ్మన్' చిత్రానికి సీక్వెల్. ఈ సినిమా తెలుగులో అమ్మోరు తల్లి పేరుతో రిలీజైంది. ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగానే కార్తికి కథ వినిపించాడ సుందర్. స్టోరీ లైన్ నచ్చడంతో కార్తీ వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశాడట. ఇక తెలుగులో నాని నటించిన 'హిట్ 3'లో కార్తీ గెస్ట్ రోల్‌లో కనిపించనున్నట్లు వార్తలొస్తున్నాయి. దీన్నిబట్టి 'హిట్ 4'లో ఆయనే హీరో అయిండొచ్చని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ వార్త నిజమో? కాదో తెలియాలంటే 'హిట్ 3' రిలీజ్ వరకు వేచిచూడాలి. ఒకవేళ 'హిట్' ఫ్రాంచైజీలో కనుక కార్తికి మూవీ కన్ఫామ్ అయితే ఆయన చేతిలో ఉన్న ప్రాజెక్టుల సంఖ్య అరడజనుకు చేరుతుంది.

## అఖండ 2 ఓటీటీ రైట్స్‌కి భారీ డిమాండ్



నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతోన్న నాలుగో చిత్రం 'అఖండ 2'పై భారీ అంచనాలున్నాయి. బాలయ్య కెరీర్లోనే తొలి పాన్ ఇండియా మూవీ కావడంతో ఇటు ఫ్యాన్స్, ఇటు సినీ ఇండస్ట్రీ ఆసక్తిగా గమనిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీ ఓటీటీ రైట్స్ గట్టి పోటీ నెలకొని ఉంది. ఈ హక్కులను ఎలాగైనా దక్కించుకోవాలని నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ పోటీ పడుతున్నాయట. నిర్మాతలు ఎంత ధర చెప్పినా సరే వెనకడుగు వేయకూడదని పట్టుదలగా ఉన్నాయని తెలుస్తోంది. హ్యాట్రిక్ కాంబో నందమూరి బాలకృష్ణ బోయపాటి శ్రీను కలయికలో 'అఖండ 2' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. సింహా, లెజెండ్, అఖండ చిత్రాలతో ఈ జోడీ వరుస హిట్లు అందుకోవడంతో 'అఖండ 2'పై భారీ అంచనాలున్నాయి. మరోవైపు 'అఖండ' నుంచి ఓటమి ఎరుగని బాలయ్య ఇటీవలే 'ఢాకు మహరాజ్'తో మరో హిట్టు ఖాతాలో వేసుకున్నారు. ఓ హీరో, డైరెక్టర్ కలిసి హ్యాట్రిక్ హిట్లు కొట్టిన రికార్డు అసలు ఈ మధ్యకాలంలో లేదు. వీరి కలయికలో నాలుగో చిత్రంగా వస్తోన్న 'అఖండ 2' కోసం ప్రేక్షకులే కాదు ఓటీటీ సంస్థలు కూడా ఎదురుచూస్తున్నాయి. బాలయ్య కెరీర్లోనే తొలి పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతోన్న ఈ చిత్రం ఓటీటీ రైట్స్ దక్కించుకునేందుకు అమెజాన్ ప్రైమ్, నెట్‌ఫ్లిక్స్ పోటీపడుతున్నాయి. ఎన్ని రూ.కోట్లు ఇచ్చి అయినా సరే ఓటీటీ రైట్స్ తామే తీసుకోవాలని పట్టుదలగా ఉన్నాయి.

'అఖండ 2' ఓటీటీ రైట్స్‌కి ఇంత డిమాండ్ ఉండటం వెనక పెద్ద కథే ఉంది. ఇటీవల సంక్రాంతికి వచ్చిన బాలకృష్ణ సినిమా 'ఢాకు మహరాజ్' హిట్ టాక్ తెచ్చుకున్నా థియేటర్లలో ఆశించినంత మేర ఆడలేదనే చెప్పాలి. అయితే నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ మొదలుపెట్టగానే రికార్డు స్థాయిలో వ్యూస్ సంపాధించింది. మొదటి వారంలో 2.5 మిలియన్ వ్యూస్ రాగా. రెండో వారంలో అంతకుమించి 2.8 మిలియన్ వ్యూస్ వచ్చాయి. నిజానికి బాలకృష్ణ సినిమాలకి ఓటీటీలో మిగతా హీరోల సినిమాల కంటే తక్కువ వ్యూస్ వస్తుంటాయి.

బాలయ్య నటన, డైలాగ్ డెలివరీ కోసం ఆడియన్స్ ఎక్కువగా థియేటర్లోనే చూసేందుకు ప్రాధాన్యత ఇస్తారు. అందువల్ల ఓటీటీలోకి వచ్చాక పెద్దగా ఎవరూ పట్టించుకోరు.

అయితే 'ఢాకు మహరాజ్' విషయంలో ఈ స్ట్రాటజీ మారింది. ఈ మూవీ ఓటీటీలో దుమ్ములేపడంతో బాలయ్య క్రేజ్ మారిపోయింది.

## డ్రగ్స్ కేసులో దసరా విలన్ అరెస్ట్



డ్రగ్స్ కేసులో మలయాళ నటుడు షైన్ టామ్ చాకోని కేరళలోని కొచ్చి పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనపై మాదకద్రవ్యాల వినియోగం, కుట్ర నేరాల కింద ఎన్‌డీపీఎస్ యాక్ట్ లోని 27, 29 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రెండ్రోజుల క్రితం కొచ్చిలోని ఓ హోటల్లో డ్రగ్స్ వినియోగిస్తున్నారన్న సమాచారం రావడంతో నార్కోటిక్ పోలీసుల బృందం తనిఖీలు చేసింది. అయితే పోలీసులు అక్కడికి రావడానికి ముందే చాకో అక్కడి నుంచి పారిపోయినట్లు వార్తలొచ్చాయి. మూడో అంతస్తులో ఉన్న ఆయన కిటికీలో నుంచి రెండో అంతస్తులోకి దూకి అక్కడినుంచి మెట్ల మార్గం గూండా పారిపోయినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో విచారణకు హాజరు కావాలంటూ కొచ్చి పోలీసులు ఆయనకు నోటీసులు జారీచేశారు. దీంతో శనివారం ఉదయం 10 గంటలకు తన న్యాయవాదులతో కలిసి షైన్ టామ్ చాకో పోలీసుల ఎదుట హాజరయ్యారు. నాలుగు గంటల పాటు ఆయన్ని విచారించిన పోలీసులు అతడి వెంట్రుకలు, గోళ్ల శాంపిల్స్ తీసుకుని డ్రగ్స్ తీసుకున్నాడా? లేదా? అని తెలుసుకునేందుకు ల్యాబ్‌కి పంపించారు. అలాగే అతడి కాల్‌డేటా, ట్రాకింగ్ హిస్టరీని సేకరించి పరిశీలిస్తున్నారు. మరోవైపు తనకు డ్రగ్ డీలర్ నజీర్‌తో సంబంధాలు ఉన్నాయని చాకో విచారణలో అంగీకరించినట్లు వార్తలొస్తున్నాయి. తనకు అతడే డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని కూడా చెప్పాడట. నజీర్‌ను వెతుక్కంటూ పోలీసు లు హోటల్‌కి వచ్చినప్పుడు తాను దొరికిపోతా నన్న భయంతోనే అక్కడి నుంచిపారిపోయినట్లు చెప్పాడట.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,